ప్రజాశక్తి

ఆదివారం 14 జూలై 2024 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

జిపిఎస్‌కు వ్యతిరేకంగా విజయవాడలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

జిపిఎస్‌పై ఆగ్రహం

- పలుచోట్ల ఉపాధ్యాయుల నిరసన
- గెజిట్ ప్రతులు దహనం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జిపిఎస్ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గజిట్ నోటిఫికేషన్‌పై ఉపాధ్యయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిఒ 54ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలోని విజయవాడ, మచిలీపట్నం, జగ్గయ్యపేట, అవనిగడ్డ తదితర ప్రాంతాల్లో యుటిఎఫ్ ఆధ్వర్యాన శనివారం గెజిట్ పత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు. యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యాన విజయవాడలోని రాష్ట్ర కార్యాలయం వద్ద జరిగిన నిరసనలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 20 ఏళ్ల నుండి సిపిఎస్ రద్దు కోసం అనేక పోరాటాలు చేస్తున్నామని, దీనిని రద్దు చేస్తామని హామీ ఇచ్చిన రాజకీయ నేతలు... అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరిస్తున్నారని విమర్శించారు. సిపిఎస్ రద్దు చేయకుండా జిపిఎస్ తీసుకురావడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. జిపిఎస్‌ను వెంటనే ఆపాలని, పాత పెన్షన్ స్కీం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు అనేక ఆశలు, ఆకాంక్షలతో ఉన్నారని, కానీ ప్రారంభంలోనే గత ప్రభుత్వం తెచ్చిన జిపిఎస్ అమలుకు నూతన ప్రభుత్వం పూనుకోవడంతో వారి ఆశలు, ఆకాంక్షలు గల్లంతయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో

(మిగతా 2లో)

పంటల సాగుకు ఊతం

- కృష్ణాజిల్లాలో భారీ వర్షం
- సగటు 60.5 మిమీ నమోదు
- అత్యధికంగా మచిలీపట్నంలో 156.8
- అత్యల్పంగా బాపులపాడులో 5.2
- జలమయమైన బందరు

చెరువును తలపిస్తున్న బందరు ప్రధాన రహదారి

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

కృష్ణా జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం ఉదయం 8.30 గంటల వరకు కృష్ణాజిల్లాలో జిల్లాలో సగటున 60.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మచిలీపట్నంలో 156.8 మిల్లీమీటర్లు, అత్యల్పంగా బాపులపాడులో 5.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ వర్షం పంటల సాగుకు ఊతం ఇస్తుంది. కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజి ఎగువన ఉన్న ప్రాజెక్టుల్లో నీరు లేకపోవడం, తొలుత గోదావరి నది నుండి పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీరూ తగినంతగా లేకపోవడంతో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో కాల్వలకు నీటి విడుదలలో జాప్యం జరిగింది. పట్టిసీమ ద్వారా కృష్ణానదికి చేరిన నీటిని ఇటీవల ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా తూర్పు, పశ్చిమ డెల్టాలోని కాల్వలకు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో 4 లక్షల 9 వేల 665 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతాయని అంచనా. ఖరీఫ్ వరి పంట కోతను నవంబర్ నెలాఖరులోపు పూర్తి చేస్తేనే రబీలో అపరాలు దిగుబడులు వస్తాయి. రైతులు వర్షాలు, బోర్ల మోటార్ల ఆధారంగానే సాగు చేపట్టారు. 72,237 ఎకరాల్లో వెద పద్ధతిలో, మరో 10,378 ఎకరాల్లో నాట్ల పద్ధతిలో వరి సాగు చేపట్టారు. పూర్తి

(మిగతా 2లో)

కృష్ణాజిల్లాలో నమోదైన వర్షపాతం

మండలం	వర్షపాతం (మిమీలలో)	మండలం	వర్షపాతం (మిమీలలో)
మచిలీపట్నం	156.8	పమిడిముక్కల	47.6
కోడూరు	152.6	పామర్రు	42.6
పెడన	133.8	మోపిదేవి	40.2
గూడూరు	110.2	పెదపారుపూడి	37.2
చల్లపల్లి	96.0	ఉంగుటూరు	35.2
మొవ్వ	89.0	కంకిపాడు	35.2
కృత్తివెన్ను	62.0	ఉయ్యూరు	34.2
బంటుమిల్లి	60.0	నందివాడ	33.2
అవనిగడ్డ	57.6	గుడివాడ	30.4
ఘంటసాల	54.8	పామర్రు	29.6
నాగాయలంక	50.8	గన్నవరం	25.4
		బాపులపాడు	05.2
		మొత్తం	1513.2

వార్త మెయిన్‌లో

సంఘటన ప్రాంతంలో అధికారులు, అగ్నిమాపక సిబ్బంది

అల్ట్రాటెక్‌లో మరో ప్రమాదం

నేడు 'పోలవరం'పై సదస్సు

హాజరుకానున్న బి.వి.రాఘవులు

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు 'పోలవరం'పై సదస్సు జరుగుతుంది. 'పోలవరం ప్రాజెక్టు – రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన శ్వేతపత్రం'పై వక్తలు మాట్లాడతారు. విజయవాడ గవర్నరుపేట ఎంబి విజ్ఞాన కేంద్రం సమీపంలోని బాలోత్సవ భవనం రెండో అంతస్తులో జరిగే ఈ సదస్సులో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, 'ఆదివాసుల జల సమాధి పోలవరం' రచయిత ఆర్.ఉమామహేశ్వరి, ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్ర ప్రసాద్, పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంత మండలాల నాయకులు పాల్గొంటారు.

సిఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నూతన సిపి రాజశేఖరరావు, బాధ్యతలు స్వీకరణ (అంతర్‌చిత్రంలో)

ప్రజలకు నమ్మకం, భరోసా కల్పిస్తా

- నూతన సిపి రాజశేఖరబాబు
- బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజలకు నమ్మకం, భరోసా కల్పిస్తానని ఎన్‌టిఆర్ జిల్లా నూతన పోలీసు

(మిగతా 2లో)

కృష్ణాజిల్లా ఎస్‌పిగా గంగాధరరావు

- పశ్చిమ గోదావరికి నయీం బదిలీ
- ఎన్‌టిఆర్ జిల్లా డిసిపిలకు ఉద్యోగోన్నతి
- డిసిపిగా గౌతమి శాలి నియామకం

ఎస్‌పి ఆర్.గంగాధరరావు

డిసిపి గౌతమి శాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ : కృష్ణాజిల్లా ఎస్‌పిగా ఆర్.గంగాధరరావు నియమితులయ్యారు. ఎపి సిఐడి ఎస్‌పిగా ఉన్న ఆయనను కృష్ణాజిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో జరిగిన 37 మంది ఐపిఎస్‌ల బదిలీల్లో భాగంగా ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలోనూ మార్పులు జరిగాయి. ప్రస్తుతం కృష్ణాజిల్లా ఎస్‌పిగా ఉన్న అద్నాన్ నయీమ్ అస్మిని పశ్చిమ గోదావరి జిల్లా ఎస్‌పిగా బదిలీ అయ్యారు. అస్మి సార్వత్రిక ఎన్నికల సమయంలో కృష్ణాజిల్లా ఎస్‌పిగా నియమితులయ్యారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఇద్దరు డిసిపిలు...ఎస్‌పిలుగా ఉద్యోగోన్నతి పొందారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (జగ్గయ్యపేట)

(మిగతా 2లో)



చేనేత సహకార సంఘాల బలోపేతానికి కృషి : మంత్రి సవిత

ప్రజాశక్తి - పెడన, గూడూరు : జిల్లాలో చేనేత సహకార సంఘాల లోపేతానికి కషి చేస్తామని, ప్రతి కార్మిక కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర బిసి, ఆర్థిక బలహీన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. పెడన నియోజకవర్గంలో శనివారం ఆమె పర్యటించారు. గూడూరు మండలం పోలవరం, కప్పలదొడ్డి గ్రామాల్లోని చేనేత సహకార సంఘాలు, పెడనలోని సదా శివలింగేశ్వర చేనేత సహకార సంఘాన్ని సందర్శించి సభ్యులతో సమావేశమయ్యారు. పోలవరంలోని శ్యాం ప్రసాద్ చేనేత సహకార సంఘం, కప్పలదొడ్డిలోని దేవల మహర్షి సహకార సంఘం, పెడనలోని శ్రీ సదాశివలింగేశ్వర చేనేత సహకార సంఘాలను సందర్శించి వస్త్రాలు, మగ్గాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేనేత వస్త్ర పరిశ్రమపై ఆధారపడి ఉన్న ప్రతి కుటుంబానికీ 365 రోజులు ఉపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. చేనేత సహకార సంఘాలకు చెల్లించాల్సిన బకాయిల అంశాన్ని సిఎం దష్టికి తీసుకెళతానన్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత కరెంటు, ముడిసరుకుపై సబ్సిడీ ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి పెడనలోని ప్రసాద్ కలంకారి వస్త్ర పరిశ్రమను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆప్కో ఎమ్‌డి పవన్ మూర్తి, చేనేత, జౌళి శాఖ కమిషనర్ శ్రీకాంత్ ప్రభాకర్, బందరు ఆర్డీవో ఎం.వాణీ, బీసీ సంక్షేమ శాఖ జేడీ తనూజ రాణి, గూడూరు తహశీల్దారు ఎస్ఎస్ శాంతి పాల్గొన్నారు.

ధన్యజీవి, ఆదర్శనేత ఆర్‌కె

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

కార్యక్రమంలో మాట్లాడుతున్న బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్ని ఆటంకాలు, ఒడుదుడుకులు, కష్ట నష్టాలు ఎదురైనా రాజీపడకుండా సిపిఎం, ఆర్టీసిలో కార్మిక ఉద్యమాల విస్తరణకు జీవితాంతం కృషి చేసిన ఆర్.కోటేశ్వరరావు ధన్యజీవి అని, ఆదర్శనేత అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. సిపిఎం నగర కమిటీ మాజీ సభ్యులు, ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ నేత ఆర్.కోటేశ్వరరావు (ఆర్‌కె) ప్రథమ వర్ధంతి శనివారం దుర్గాపురం రజకవీధిలో జరిగింది. ముందుగా ఆర్‌కె చిత్రపటానికి బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తదితర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం దుర్గాపురం శాఖా కార్యదర్శి మల్లంపల్లి శివ అధ్యక్షతన జరిగిన సభలో బాబూరావు మాట్లాడుతూ ఆర్‌టిసిలో వృత్తి పరంగా అనేక ఇబ్బందులు ఎదురైనా, ఆర్థిక సమస్యలు చుట్టుముట్టినా వాటన్నింటినీ లెక్కచేయకుండా అటు సిపిఎంకు, ఇటు ఆర్టీసిలోని కార్మిక ఉద్యమానికి ఆర్‌కె తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ఉద్యమమే ఊపిరిగా పని చేసిన ఆర్‌కెను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దుర్గాపురంతోపాటు సుందరయ్య నగర్‌లో పార్టీ విస్తరణకు కృషి చేశారని గుర్తుచేశారు. అలాగే ఎస్‌డబ్ల్యుఎఫ్ విస్తరణకూ తీవ్రంగా శ్రమించారని అన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యు.సుందరయ్య మాట్లాడుతూ ఆర్‌టిసి వర్క్‌షాపు సమస్యలపై, మెకానికల్, గ్యారేజి సమస్యలపై ఎంతో అవగాహనతో ఆర్‌కె మాట్లాడేవారని గుర్తుచేశారు. యాజమాన్యం నుంచి అనేక ఆటుపోట్లు, వత్తిడులు, బెదిరింపులు ఎదురైనా వాటన్నింటినీ లెక్క చేయకుండా ఫెడరేషన్ విస్తరణకు అహోరాత్రులు శ్రమించారని తెలిపారు. ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.గంగాధర్ మాట్లాడుతూ ఆర్టీసిలో తాను, ఆర్‌కె ఇద్దరం ఒకేసారి 2007లో రిటైర్డ్ అయ్యామని, అప్పటి నుంచి ఆయన మరణించేంత వరకు రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై జరుగుతున్న అనేక పోరాటాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా దోహదపడ్డామన్నారు. ఎపిఇఆర్‌పిఎ రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌ఎ శాస్త్రి మాట్లాడుతూ అసోసియేషన్ విస్తరణకు ఆర్‌కె ఎంతో తోడ్పాటునందించారని తెలిపారు. ఫెడరేషన్ మాజీ నాయకులు పి.మురహరి మాట్లాడుతూ ఆర్టీసిలో ఉద్యమ విస్తరణకు కోటేశ్వరరావు తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణరావు మాట్లాడుతూ ఆర్‌కె సేవలను కొనియాడారు. ముందుగా వక్తలను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి.ప్రవీణ్ వేదిక మీదకు ఆహ్వానించగా, నాయకులు బాలాజీ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్‌ఎం నగర కార్యదర్శి అప్పన్న, ఆర్‌కె భార్య సరోజనీ, కుమారుడు నాగమల్లేశ్వరరావు, కుమార్తెలు నాగమణి, స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా, మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A. 866/2019, I.A. 867/2019
IN O.S. 777/2002
బిట్వీన్ :
పిచ్చుక కోట విశ్వనాథం (డైడ్) అండ్ అదర్స్
.... పిటీషనర్స్/ ప్లెయింటిఫ్స్
మరియు
వూటుకూరి సుబ్బారావు (డైడ్) అండ్ 8 అదర్స్
..... రెస్పాండెంట్స్/ డిఫెండెంట్స్
టు,
7వ రెస్పాండెంట్/ డిఫెండెంట్ :
Metla Supadma Hema Kumar W/o. M.Sudhakara Rao, R/o J.E. 422, Security Colony, VTPS, Ibrahimpatnam, Krishna Dist (Present NTR District)
పై నెంబరు I.A. 866/2019, I.A. 867/2019 in O.S. 777/2002 నందు 7వ రెస్పాండెంటు / డిఫెండెంటు అయిన మీ హాజరు నిమిత్తం ది. 31-7-2024 నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 31-7-2024
మచిలీపట్నం **సోడిశెట్టి బాలాజీరావు**
ది.13-7-2024 **పిటీషనర్స్ తరపున న్యాయవాది.**

16న కేన్సర్‌పై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆధ్వర్యాన ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు కేన్సర్‌పై అవగాహనా సదస్సు జరుగుతుందని బాధ్యులు కె.స్వరూపరాణి ఒక ప్రకటనలో తెలిపారు. గవర్నరుపేట బాలోత్సవ్ భవన్ రెండో అంతస్తులో జరిగే ఈ సదస్సులో ముఖ్యవక్తగా మణిపాల్ ఆస్పత్రికి చెందిన ప్రముఖ కేన్సర్ శస్త్రచికిత్సా నిపుణులు డాక్టర్ జి.కృష్ణారెడ్డి పాల్గొంటారని తెలిపారు. వివరాలకు 9490098022 నెంబరులో సంప్రదించాలని కోరారు.

జగన్‌ను కలిసి మాజీ ఎంఎల్ఎ కైలే

ప్రజాశక్తి - విజయవాడ : తాడేపల్లిలో వైసిపి అధినేత, మాజీ సిఎం వై.ఎస్.జగన్మోహనరెడ్డిని శనివారం పామర్రు మాజీ ఎంఎల్ఎ కైలే అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

టైటిల్ డీడ్ పోయినది
కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, నార్త్ వల్లూరు గ్రామ కాపురస్తులైన బొల్లా శ్రీనివాసరావు భార్య అయిన బొల్లా రజనీకుమారి అను నా యొక్క టైటిల్‌డీడ్ పుస్తకం పోయినది. నాకు గూడూరు మండలంలో ఆకుమర్రు గ్రామంలో గల రీ.సర్వే నెం. 29-2లో య. 0-535 సెంట్ల మాగాణిభూమి కలదు. సదరు భూమికి చెందిన **టైటిల్‌డీడ్ పుస్తకం నెం. 55803.** జిరాక్స్ తీయించుకునే నిమిత్తం తోట్లవల్లూరుకు తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో పోయినది. ఎంత వెదికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్‌లో గానీ, క్రింది నా అడ్రస్‌లో గాని ఇవ్వగలరు.
ఇట్లు
బి.రజనీకుమారి, భర్త: శ్రీనివాసరావు,
నార్త్‌వల్లూరు, తోట్లవల్లూరు మండలం,
కృష్ణాజిల్లా. సెల్ : 741683459

మొదటిపేజీ తరువాయి

పంటల సాగుకు ఊతం

స్థాయి విస్తీర్ణంలో పంటల సాగు చేపట్టాలంటే తూర్పు డెల్టాకు రోజూ సగటున 8 వేల క్యూసెక్కుల నీరు అవసరం అవుతుంది. అయితే ఎగువన ప్రాజెక్టుల్లో నీరు లేకపోవడంతో పట్టిసీమ, ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా ప్రకాశం బ్యారేజీకి చేరుతున్న నీటిని కాల్వలకు విడుదల చేస్తున్నారు. రైవస్ కాలువకు 1700 క్యూసెక్కులు, కృష్ణాఈస్టర్న్ బ్యాంకు కెనాల్‌కు 500 క్యూసెక్కులు, బందరు కాల్వకు 800 క్యూసెక్కులు, ఏలూరు కాల్వకు 900 క్యూసెక్కుల చొప్పున మొత్తం 3,900 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాల్వల సామర్థ్యానికన్నా 4,100 క్యూసెక్కుల నీరు తక్కువగా విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో కృష్ణాజిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు పంటల సాగుకు ఊతమిచ్చాయి. రైతులు పంటల సాగు వేగవంతం చేయనున్నారు.

బందరు రోడ్లు జలమయం

భారీ వర్షానికి జిల్లా కేంద్రమైన మచిలీపట్నం రోడ్లు జలమయమయ్యాయి. డ్రైన్లు పొంగి మురుగునీరు రోడ్లపై ప్రవహించింది. లక్ష్మీటాకీస్, జిల్లా కోర్టు, బస్టాండ్ తదితర సెంటర్ల నుండి కోనేరు సెంటర్ వరకు ప్రధాన రహదారి ఇరువైపులా నీటితో నిండిపోయింది. బైపాస్ రోడ్డులో లక్ష్మీటాకీస్ సెంటర్ నుంచి మార్కెట్ యార్డు రోడ్డు వరకు, జిల్లా కోర్టు రోడ్డు, నాయర్ బడ్డీ సెంటర్ ప్రాంతాల్లో నీళ్లు రోడ్డుపై నిలిచిపోయాయి. బస్టాండ్‌తోపాటు టెంపుల్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, పేర్ని నాని నగర్, మందులగూడెం తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి.

జిపిఎస్‌పై ఆగ్రహం

యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, సుందరయ్య మాట్లాడుతూ తమ సమస్యల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్, జిల్లా కార్యదర్శి బి. రెడ్ స్టార్, జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ ఎ.గోపాలకష్ణ, కష్ణా జిల్లా కార్యదర్శి ఎం.జోగిరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.భగీరథి, వివిధ మండలాల నాయకులు ఎం శ్రీనివాసరావు, కె.మల్లికార్జున రెడ్డి, ఎస్ఆర్‌హెచ్.దేవ్, బి.రమేష్, ఎ.భరత్, ఎం.లలిత శ్రీ, జానకి యోగేశ్వరి, చందనపు వెంకట రమణ, బి.సుబ్బారెడ్డి, టి.శ్రీనివాసరావు, బొల్ల వెంకటేశ్వర రావు, ఆర్మ్ స్ట్రాంగ్, చలపతి రావు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా ఎస్పిగా గంగాధరరావు

కె.శ్రీనివాసరావు పల్నాడు జిల్లా ఎస్పిగా, మరో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (శాంతి భద్రతలు) అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లా ఎస్పిగా నియమితులయ్యారు. అనంతపురం ఎస్పి గౌతమి శాలి ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ డిసిపి (శాంతిభద్రతలు)గా నియమితులయ్యారు.

ప్రజలకు నమ్మకం, భరోసా కల్పిస్తా

కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు చెప్పారు. నగరంలోని పోలీసు కమిషనర్ కార్యాలయంలో పోలీసు కమిషనర్‌గా శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ముందుగా సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. కమిషనరేట్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ రాజశేఖరబాబు మీడియాతో మాట్లాడుతూ ప్రజల్లో నమ్మకాన్ని, భరోసాను కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. వినూత్న రీతిలో పోలిసింగ్ నిర్వహిస్తానని, నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై దృష్టి పెడతానని అన్నారు. ఫిర్యాదుదారుల్లో నమ్మకం కలిగించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. సిటిజన్ పోర్టల్ ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులు తెలియజేయవచ్చన్నారు. గ్రీవెన్స్ సెల్‌ను మరింత పటిష్టం చేస్తానని, మహిళల భద్రత విషయంలో ప్రత్యేక దష్టి కేంద్రీకరిస్తానని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని చెప్పారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో పోలీసు సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. సీసీ కెమెరాల పని తీరును మెరుగు పరుస్తామని వివరించారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టేందుకు అందరూ సహకరించాలని కోరారు. మహిళల అదృశ్యం కేసులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ నివారణకు చర్యలు తీసుకుంటామని, డే, నైట్ బీట్లను మరింత పెంచుతామని తెలిపారు. సైబర్ నేరాల విషయంలో వినూత్న రీతిలో ముందుకు వెళ్తామని, రోడ్ సేఫ్టీపై దష్టి పెడతామని చెప్పారు. సైబర్ నేరాలపట్ల ప్రజలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, వాటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమన్నారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలని, Cybercrime.gov.in పోర్టల్లో బాధితుల పేరు, మెయిల్ ఐడి, ఇతర వివరాలను ఫిర్యాదులో పేర్కొనాలని సూచించారు. నేరం ఎలా జరిగిందనే అంశాన్ని రిపోర్టులో పూర్తిగా నమోదు చేయాలన్నారు. వీటిపై ప్రజలకు పలు అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తామన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ అమలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డిసిపిలు అధిరాజ్ సింగ్, కె.శ్రీనివాసరావు, ఎబిటి ఎస్.ఉదయరాణి, కె.చక్రవర్తి, ఎడిసిపిలు టి.కనకరాజు, ఎం.కష్ణ మూర్తి నాయుడు, డి.ప్రసాద్, పలువురు ఎసిపిలు, సిఐలు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబును కలిసిన సిపి

ఎన్‌టిఆర్ జిల్లా సిపిగా ఎస్.వి.రాజశేఖరబాబు బాధ్యతలు స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించారు.

మహారాజశ్రీ కాకినాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No.1684/2022 in A.S.No.137/2016
Between:
శ్రీ కోరంగేశ్వరస్వామి టెంపుల్, కోరంగి గ్రామం, Rep. by its Executive Officer ...అప్పిలెంట్/పిటిషనర్
మరియు
చంద్రాల గణేశ్వరరావు (died) & వగైరాలు
...రెస్పాండెంట్స్/రెస్పాండెంట్స్
To: రెస్పాండెంట్స్:
R2: శ్రీమతి చంద్రాల శేషారత్నం, W/o. గణేశ్వరరావు, C/o. చిలకా వెంకటేశ్వరరావు, చిన్నయ్యగూడెం, పశ్చిమగోదావరి జిల్లా.
R3: శ్రీమతి యార్లగడ్డ సూర్యకుమారి, W/o. శ్యామ్‌కుమార్, సిద్ధార్థ నగర్, విజయనగరం బస్‌స్టాండ్ దగ్గర, మెయిన్‌రోడ్, విజయనగరం-531202, (A.P.)
R4: శ్రీమతి కోరంగి అరుణ, W/o. సతీష్, M.G. రోడ్, చంద్రమౌళిపురం, శ్రీరామ్ నగర్, బెంజ్ సర్కిల్, విజయవాడ - 520 010
పై నెంబరు అప్పీల్‌లో 1వ రెస్పాండెంట్ చంద్రాల గణేశ్వరరావు గారు చనిపోయినందున వారి వారసులైన మిమ్ములను చేర్పించమని కోరుచూ దాఖలుచేసిన పిటిషన్‌పై మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.**22-07-2024** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు పై శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమందు విచారించి తీర్మానించడమగును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
మిత్తిపాటి వెంకట విశ్వేశ్వర సుబ్రహ్మణ్యం
అడ్వకేట్, డో.నెం.2-46-7
కాకినాడ **విళ్ళవారి వీధి, వెంకట్‌నగర్**
13-07-2024 **కాకినాడ - 533 003**

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: PUTTUR
I.P.No. 1 of 2024
BETWEEN:
Thenneti Himachandra
...Petitioner/Debtor
AND:
Mavuduri Kameswara Rao & 35 Others
...Respondents/ Creditors
SUMMONS AND NOTICES TO RESPONDENTS.No's. 18, 20,26,31& 32:
· **R18: C.KUMAR SWAMY**, son of not known, Hindu, aged about 28 years, Private Employee, Mobile No. 8919313849, Aadhaar number and E.mail. Id: not known, residing at Door.No.29-44-27/2, SBI Colony, Prakash Rao Peta, Visakhapatnam Town & Mandal, Visakhapatnam District, Andhra Pradesh - 530020 within the jurisdiction of Prl.S.C.J., Visakhapatnam.
· **R20: K.NAGESWARA RAO**, son of K. Nokka Raju, Hindu, aged about 32 years, Private Employee, Mobile No.9704778862, Aadhaar number and E.mail. Id: not known, residing at Door.No.45-4-15, Akayyapalem, Visakhapatnam (Urban) Mandal, Visakhapatnam District, Andhra Pradesh - 530001 within the jurisdiction of Prl.S.C.J., Visakhapatnam.
· **R26: KARRI NAGA SRIDEVI**, wife of not known, Hindu, aged about 42 years, New Fair Link Job Consultancy, Mobile No.7032226192, Aadhaar number and E.mail. Id: not known, residing at 3rd floor, Radha Apartment, 3rd Line, Dhwarka Nagar, Opp:Annapurna Hospital, Visakhapatnam District, Andhra Pradesh - 530017 within the jurisdiction of Prl.S.C.J., Visakhapatnam.
· **R31: M.D.Khasim**, son of not know, Hindu, aged about 35 years, Private Employee, Mobile No.9661143146, Aadhaar number and E.mail. Id: not known, residing at Door.No.1-45/73, Gandhi Nagar Street, Vijayawada (Urban), Vijayawada District, Andhra Pradesh - 502355 within the jurisdiction of Prl.S.C.J., Vijayawada.
· **R32. NIRMALA**, wife of not known, Hindu, aged about 30 years, Private Employee, Mobile No.8688069002, Aadhaar number and E.mail. Id: not known, residing at Door.No.2-33, BhavaniPuram, Vijayawada (Urban), Vijayawada District, Andhra Pradesh - 520012 within the jurisdiction of Prl.S.C.J., Vijayawada.
The Petitioner filed a suit against you for Insolvency Petition, the above Insolvency Petition is posted for your appearance before this Hon'ble court on:29.07.2024 in person or through your advocate at about 10:30 am, and file your objection if any otherwise the matter will be decided Ex-Party.
Date of hearing: 29.07.2024.
SRI K.MURALI REDDY,
B.Com., M.A., M.B.A., L.L.M.,
ADVOCATE-PUTTUR
CONTACT.No.9849979898,8985815649

యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిపిఎస్ ప్రతులు దహనం

మచిలీపట్నంలో...

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సిపిఎస్ ఉద్యోగులకు జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రం విడుదల చేయడాన్ని నిరసిస్తూ యుటిఎఫ్, రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు యుటిఎఫ్ కృష్ణా జిల్లా కార్యాలయం ఎదుట శనివారం జిపిఎస్ గెజిట్ కాపీలను దగ్ధం చేసి .జి ఓ లను మంటల్లో వేసి దహనం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉద్యోగు ఉపాధ్యాయుల ఆకాంక్షగా ఉంటే, దానికి విరుద్ధంగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిపిఎస్‌ను బ్యాక్ డేట్ తో జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. 2023 అక్టోబర్ నుంచి సిపిఎస్ ఉద్యోగులందరినీ జిపిఎస్ లోకి తెస్తూ రాజ పత్రాన్ని ఇప్పుడు విడుదల చేయటం ఉద్యోగ, ఉపాధ్యాయులు మోసపుచ్చుటమేనని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ రాజపత్రాన్ని రద్దు చేయాలని, తక్షణం పాత పెన్షన్ ని పునరుద్ధరించడానికి కోసం చర్యలు తీసుకోవాలని జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజా శ్రీధర్ డిమాండ్ చేశారు. 2017లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ని తక్షణం అమలు చేసి 2003 డిఎస్సీ ద్వారా ఆపాయింట్ అయిన ఉపాధ్యాయులందరినీ తిరిగి పాత పెన్షన్ లోకి పునరుద్ధరించడానికి కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు, టి.నాగేశ్వరావు , మచిలీపట్నం నగర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకటేశ్వర రావు గోవి నాగేంద్రరావు మచిలీపట్నం మండల శాఖ అధ్యక్షులు అడపా శ్రీనివాసరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

అవనిగడ్డలో...

ప్రజాశక్తి-అవనిగడ్డ : గత ప్రభుత్వం కాలంలో రూపొందించిన జిపిఎస్ విధానానికి ఎన్డీఏ ప్రభుత్వం గజిట్ నోటిఫికేషన్ విడుదల చేయటాన్ని నిరసిస్తూ అవనిగడ్డలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిపిఎస్ ప్రజలను దగ్ధం చేశారు. శనివారం యుటిఎఫ్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ జిపిఎస్ అమలుపరుస్తూ గజిట్ నోటిఫికేషన్ ఓటమి ప్రభుత్వం ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన చర్యగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేఏ ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బి కనకారావు, ప్రధాన కార్యదర్శి జే లెనిన్ బాబు, కార్యదర్శులు బి జె గోపాలకష్ణ ఎన్ వెంకటేశ్వరరావు, ఎల్ సుభాషిణి వివిధ మండల శాఖల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

కోటగిరి లంకలో డ్రైనేజీ పనులను పర్యవేక్షిస్తున్న టిడిపి నాయకులు

మురుగునీరు తొలగింపు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని కోటగిరి లంక గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆదేశాలతో పంచాయతీ వారు పరిష్కరించారు. ఆ ప్రాంతంలో సిమెంట్ రోడ్డుపై పశు వుల వ్యర్ధాలు వేయడంతో ఆర్సీఎం చర్చి ప్రధాన రోడ్డు మీద నిత్యం మురుగుపారుతూ ఉండేది. దీనివల్ల చర్చికి వెళ్లే భక్తులు ఆ ప్రాంతవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ దష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే ఆ సమస్యను పరిష్కరించాలని పంచాయతీ అధికారులను ఆదేశించడంతో శనివారం పంచాయతీ ఈవో తోట శ్రీనివాసరావు జెసిబి సాయంతో పెంటపోగును తొలగించడంతో రోడ్డు మీద ఉన్న మురుగు నీటిని కూడా తొలగించారు. దీనితో ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేశారు కాగా ఈ కార్యక్రమాన్ని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్ర సుధాకర్ ఆ పార్టీ నాయకులు కంచర్ల ఆనంద్ ది డ్ల వెంకటేష్ పర్యవేక్షించారు.

వర్క్ షాప్

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలోని శ్రీనివాస కళ్యాణం మండపంలో కృష్ణాజిల్లా మోటార్ మెకానికల్ వర్క్ షాప్ శనివారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పామరు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా విచ్చేసి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలను అందిపుచ్చుకోవాలని ఈసందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెకానికల్ అధ్యక్షులు ఎండి అక్బర్ భాష, కార్యదర్శి సిఎస్ ఖాన్, పామర్రు రామాంజనేయులు, రవికుమార్, శ్రీనివాసరావు, ఆముదాలపల్లి గోపాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి కుప్పకూలిన ఇంటిగోడ

- తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-ఘంటసాల : ఐదుగురు కుటుంబ సభ్యులతో నిద్రిస్తున్న సమయంలో భారీ వర్షానికి ఇంటి గోడ కుప్పకూలడంతో ప్రాణాపాయం నుంచి బయటపడిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి ఘంటసాల మండలం పాపవినాశనం, ఎస్సీ కాలనీలో చోటు చేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాల మేరకు ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మొవ్వ జన్ను, భార్య ముగ్గురు పిల్లలు, తల్లితో కలసి రేకుల షెడ్డులో నివసిస్తున్నాడు. శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులు నిద్రించిన తర్వాత భారీ వర్షం ప్రారంభమైంది. సుమారు అర్ధరాత్రి రెండు గంటల సమయంలో వారు నివసిస్తున్న ఇంటి గోడ బయట వైపుకు కుప్పకూలిపోవడంతో భారీ శబ్దం వచ్చింది. భయంతో ఒక్కసారి ఉలిక్కిపడే లేచిన కుటుంబ సభ్యులు ఇంటి గోడ కూలిపోవడంతో తీవ్ర భయాంద ోళనకు గురయ్యారు. అదే గోడ ఇంటి లోపల వైపు కూలినట్లయితే భారీ ఆస్తి నష్టంతో పాటు కుటుంబ సభ్యులు కూడా ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడేదని గ్రామస్తులు తెలిపారు. అయితే ఇటీవల జన్ను కుమారుడికి అనారోగ్యం రావడంతో ఆపరేషన్ చేయించారు. కూలి పనులు చేసుకుంటే జీవనం సాగించే జన్ను ఇంటి గోడ కూలిపోవడంతో వర్షానికి కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడు తున్నారు. అధికారులు, ప్రభుత్వంతో పాటుగా దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

సబ్సిడీపై ఎరువులు పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి : ప్రభుత్వ ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మోపిదేవి జెడ్పిటిసి సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని కొక్కిలిగడ్డ గ్రామంలో గల మల్టీపర్పస్ గోడౌన్ వద్ద గురువారం సబ్సిడీపై ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు ఆధ్వర్యంలో మల్లికార్జున రావు ప్రారంభించారు. సబ్సిడీపై పంపిణీ చేసే ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జడ్పిటిసి అన్నారు. పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ ఖేతావత్తుల లీలా పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దిడ్ల రాణీ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, కే కొత్తపాలెం సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, ఉప సర్పంచ్ ముమ్మనేని బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు పులిగడ్డ వద్ద నీరు విడుదల

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆదివారం ఉదయం 11 గంటలకు మోపిదేవి వార్పు వద్ద పట్టిసీమ ద్వారా వచ్చిన గోదావరి జలాలను దివిసీమలోని ప్రధాన కాలువలకు విడుదల చేసే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇరిగేషన్ డిఈ ఆర్ రవికిరణ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పాల్గొని నీటిని విడుదల చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి దివిసీమలోని రైతులు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు హాజరై విజయవంతం చేయాలని డి ఈ కోరారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

మృతుడు వరప్రసాద్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామంలో శనివారం విద్యుత్ షాక్ గురై ఓ వ్యక్తి మృతి చెందారు. ఏపి ఫైబర్ నెట్ పని నిమిత్తం వైర్లు లాగుతుండగా వరప్రసాద్ అనే వ్యక్తికి కరెంటు వైర్ తగలడంతో అక్కడికి అక్కడే మృతి చెందాడు. అతనికి భార్య, పిల్లలు, ఉన్నారు.

మంగలేరులో యువకుడు గల్లంతు

నాగశీను (ఫైల్)

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నగర పరిధిలోని శారదానగర్ శివారు మంగలేరులో చేపలు పడుతూ యువకుడు గల్లంతైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. శారదానగర్ కళ్యాణ నగర్ మత్యకార కుటుం బానికి చెందిన మైలా నాగశీను (28) శనివారం సాయంత్రం చేపలు పడుతూ అదుపుతప్పి మంగలేరులో పడిపోయాడు. ప్రతి రోజూ రొయ్యల కంపెనీల్లో పనిచేస్తూ ఖాళీ సమయాల్లో కాలువల్లో వలతో చేపలు పడుతూ కుటుంబాన్ని పోషించు కుంటున్నారు.స్థానికుల సమాచారం మేరకు ఫైర్ సిబ్బంది, ఇనకుదురు పోలీస్,రెవిన్యూ సిబ్బంది ఆద్వర్యంలో పోలాటితిప్ప గ్రామానికి చెందిన గజఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. కొందరు స్వార్థం కోసం నిబంధనలకు విరుద్ధంగా మంగలేరులో పూడిక తీత పేరుతో విచ్చల విడిగా మట్టి తోలకాలు చేసి ముప్పై అడుగుల లోతు తొవ్వడం, మట్టి మాఫీయా సాగించిన అరాచకాల వల్ల వక నిండు ప్రాణం పోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మృతుడికి ,భార్యా ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి - గుడివాడ : పేకాట ఆడుతున్న ఎనిమిది మంది జూదరులను పోలీసులు అరెస్టు చేశారు. టూ టౌన్ పోలీసులు కథనం ప్రకారం 12 వ తేదీన రాత్రి గుడివాడ ఆటోనగర్ ఐదో రోడ్డు నందుగల రావులపల్లి పార్థసారథి లారీ గ్యారేజ్ నందు కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. నాగరాజుకి వచ్చిన సమాచారం మేరకు కోత ముక్క ఆడుతుండగా ఎనిమిదిమందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.61,010లు నగదును 8 సెల్ ఫోన్స్ ను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు. ఎవరైనా పేకాటలు మొదలగు సంఘవిద్రోహ చర్యలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ నాగ దుర్గారావు హెచ్చరించారు.

20 నుండి హాస్టళ్ల సందర్శన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టఇలా సమస్యలు సేకరించేందుకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జులై 20 నుంచి 30 తేదీ వరకు ప్రభుత్వ హాస్టల్లో సందర్శన చేపట్టనున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి మందగల సాయికుమార్ తెలిపారు. ఏ ఐ ఎస్ ఎఫ్ కష్ణాజిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక మోదుమూడి శ్రీహరి రావు భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో సాయికుమార్ మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ, ఎస్సీ ఎస్టీ ,మైనారిటీ ,గురుకుల హాస్టళ్ల సమస్యల పరిష్కారం కొరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జులై 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రంలోని 26 జిల్లాలలో హాస్టల్లో విద్యార్థుల దగ్గర నుండి సమస్యలను సేకరించి వాటి పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మూతబడిన హాస్టలను వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు. చాలా హాస్టళ్లు శిథిలావస్థలోకి చేరాయని వాటికి వెంటనే మరమ్మతులు చేయాలని, పూర్తిగా పాడుబడిన హాస్టల్ లను నూతన భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కష్ణాజిల్లా కన్వీనర్ సాదిక్, నాయకులు సన్నీ పాల్గొన్నారు.

వంతెనను పరిశీలిస్తున్న పోలీసులు

వంతెనపై రాకపోకలు నిలిపివేయండి

ప్రజాశక్తి - గంపలగూడెం: స్థానిక కట్టలేరు వంతెనపై రాకపోకలు నిలిపివేయాలని గంపలగూడెం తహశీల్దార్ డి.సుగుణ ఆదేశించారు. పడుతున్న వర్షాల నేపథ్యంలో శనివారం సాయంత్రం కట్టలేరు వద్దకు స్థానిక ఎస్ఐ ఎస్.శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. వరద ఉధృతి పెరిగే అవకాశాలు ఉన్నందున రాకపోకలకు అంతరాయం అన్నారు. వంతెనకు ఇరువైపులా ఉన్న గ్రామాల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలన్నారు. అప్పటివరకు స్థానిక పోలీసులు రాకపోకల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటారన్నారు. వరద తీవ్రత తగ్గిన తర్వాత తిరిగి రాకపోకలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వను న్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని అతిక్రమిస్తే చర్యలు చేపడతామని సుగుణ హెచ్చరించారు.

దుర్గమ్మను దర్శించుకున్న నూతన సిపి

ప్రజాశక్తి - వన్ టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్ర కీలాద్రి దుర్గమ్మను విజయ వాడ నూతన నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి దర్శనానంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఇఒ ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ వర్థంతి

ప్రజాశక్తి - నందిగామ : శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ విద్యా చక్రవర్తి డాక్టర్ బిఎస్.రావు మొదటి వర్థంతి కార్యక్రమం రైతు పేట శ్రీ చైతన్య స్కూల్‌లో నిర్వహిం చారు. ఈ కార్య క్రమానికి నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య హాజరై డాక్టర్ బి.ఎస్.రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సంద ర్భంగా ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య, విద్యా సంస్థల చైర్మన్ విద్యా చక్రవర్తి మాట్లా డారు. డాక్టర్ బిఎస్.రావు ఎంతో ముందు చూపుతో తనదైన శైలిలో ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి మెయిన్స్‌లో మొదటి ర్యాంకు అడ్వాన్స్‌లో ఫస్ట్ ర్యాంక్ నీట్‌లో మొదటి ర్యాంకు అందించిన మహాశ్యాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వినోద్ ప్రిన్సిపాల్ రమేష్ పవారి ఏజీఎం మురళీకృష్ణ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

వర్థంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ సౌమ్య, శ్రీచైతన్య విద్యాసంస్థల ఉపాధ్యాయులు

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : 27,28 తేదీల్లో మైలవరంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ప్లీనరీ సమావేశాలు జరుగుతాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వర రావు తెలిపారు. నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో ప్లీనరీకి సంబంధించిన పోస్టర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమావేశాలు మైలవరంలో ఈ నెల 27,28 తేదీల్లో జరుగుతున్నాయని, దీనికి ముఖ్య అతిథులుగా ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు. మున్సిపల్ స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాలలో నాడు - నేడు పనులను నిలిచిపోయాయని, అన్ని పాఠశాలల్లో మొండి గోడలతో ఉన్నాయని అన్నారు. చాలా పాఠశాలల్లో మరుగుదొడ్లు కూడా లేవని చెప్పారు. సంక్షేమ హాస్టల్, గురుకుల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలను పేర్కొన్నారు., ప్రత్యేక నిధులు కేటాయించి సంక్షేమ హాస్టల్స్‌ను అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. డిగ్రీ ఆన్లైన్ అడ్మిషన్లను రద్దుచేసి, ఆఫ్‌లైన్‌లోనే అడ్మిషన్లు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. 9,10 తరగతుల్లో సిలబస్ మార్పుల వలన తలెత్తిన సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థుల స్థాయికి మించిన సిలబస్ పెట్టారని, హిందీ రాష్ట్రాల్లో సిలబస్‌ను తీసుకొచ్చి మన రాష్ట్రంలో పెట్టడం వల్ల విద్యార్థులకు అర్థం కాక తలలు పట్టుకుంటున్నారన్నారు. దీన్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విజయవాడ నగర కార్యదర్శి టీ.కుమార స్వామి, నగర నాయకులు అవినాష్, షణ్ముక్, ప్రసాద్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రివిలేజ్ కార్డుల ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : వైద్య సేవల కోసం కామినేని ఆస్పత్రికి వచ్చే పేషెంట్లకు స్పెషల్ ప్రివిలేజ్ కార్డులు అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. విజయవాడ పోరంకిలోని కామినేని ఆసుపత్రి ఈ కార్డు ద్వారా రోగులు తమ ఆసుపత్రిలోని వైద్య సేవల్లో పలు డిస్కౌంట్లు పొందొచ్చని వెల్లడించారు. ఈ మేరకు ప్రివిలేజ్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బోడె ప్రసాద్‌ను కామినేని ఆసుపత్రి యాజమాన్యం సన్మానించారు. ఈ సందర్భంగా కామినేని హాస్పిటల్స్ క్లస్టర్ హెడ్, పి.సునీల్ కుమార్ మాట్లాడుతూ 'అందరికీ మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కామినేని ఆసుపత్రి పనిచేస్తోందన్నారు. రోగులు డిస్కౌంట్ ధరలకే వైద్యసేవలను పొందే సౌకర్యం ఈ కార్డు కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా పెనమలూరు ఎంఎల్ఎ బోడె ప్రసాద్ మాట్లాడుతూ ఇంత గొప్ప వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను నేను ప్రశంసిస్తున్నానన్నారు. ఈ ప్రివిలేజ్ కార్డ్ చొరవతో విజయవాడలోని ఎంతో మంది పేషెంట్లు లబ్ధి పొందుతారన్నారు. కామినేని ఆసుపత్రి అందిస్తున్న ప్రివిలేజ్ కార్డు ద్వారా వైద్య సేవల్లో మెడిసిన్ కొనుగోలులో పలు డిస్కౌంట్లు పొందొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పీ సునీల్ కుమార్ (క్లస్టర్ హెడ్), డాక్టర్ పాపారావు (ఆర్థోపెడిక్ సర్జన్), డాక్టర్ వర్ధన్ (జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్), డాక్టర్ వినతి (పల్మనాలజిస్ట్), డాక్టర్ సుధీర్ (న్యూరాలజిస్ట్) తదితరులు పాల్గొన్నారు.

కార్డులు ఆవిష్కరిస్తున్న బోడే ప్రసాద్, తదితరులు

ఇసుక ట్రాక్టర్‌పై వివాదం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : అక్రమంగా మునేటి నుండి ఇసుక తరలించేందుకు ప్రయత్నించిన ఒక ట్రాక్టర్ విషయంలో పోలీసులకు కొందరు వ్యక్తులకు మధ్య వాగ్వివాదం జరిగింది. వివరాల ప్రకారం... ఈనెల 6న రాత్రి వత్సవాయి మండలం సింగవరం గ్రామ నుండి పెనుగంచిప్రోలుకు ఇసుక కోసం ఒక ట్రాక్టర్ వెళ్లగా పెనుగంచిప్రోలు ఎస్ఐ ఆ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఆ ట్రాక్టర్ గల రైతు తిరుపతమ్మదేవస్థానం మాజీ చైర్మన్ చెన్నకేశవరావుకు సమాచారం అందించగా ఆ ట్రాక్టర్‌లో ఇసుక లేదని చెన్నకేశవరావు ఎస్ఐని ప్రశ్నించడంతో ఎస్ఐ ట్రాక్టర్‌ను విడిచిపెట్టారు. మరలా గంట వ్యవధిలోనే సింగవరం వెళ్లి పోలీసులు ఆ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని ఒక ప్రముఖ నాయకుని ఆధీనంలో ఉన్న కాంటమనేని ఫంక్షన్ హాల్‌లో ఐదు రోజులు ఉంచారు. శనివారం ఉదయం స్థానిక పోలీసులు ఒక జెసిబితో ట్రాక్టర్‌ను ఇసుకతో నింపేందుకు ప్రయత్నించగా ఈ విషయమై పోలీసులను మరలా ప్రశ్నించగా వాగ్వాదం జరిగినట్లు చెన్నకేశవరావు తెలిపారు. రాష్ట్ర నెడ్ కాప్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేల్పుల రవికుమార్ అక్కడకు చేరుకుని ఆందోళన చేశారు. ఈ వ్యవహారాలకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్

పోలీసుల వద్ద ఉన్న జెసిబి

ఉత్సాహంగా చెస్ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడలోని కానూరులో ఆహ్వానం కళ్యాణమండపం వేదికగా జరుగుతున్న స్పార్క్ చెస్ అకాడమీ రెండో ఇంటర్నేషనల్ బిలో 1800 ఫిడే రేటింగ్ ఓపెన్ చెస్ పోటీలు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి. దేశ, విదేశాలనుండి పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీనితో పోటీల ప్రాంగణం క్రీడాకారుల కళ కళ లాడుతుంది. రెండోరోజు శనివారం ఆరు రౌండ్లు ముగిసేసరికి 6/6 పాయింట్లతో క్రీడాకారులు ముందంజలో ఉన్నారు. టి.నిశ్చల్ విజయవాడ క్రీడాకారుడు ముందంజలో ఉన్నాడు. తనతో పాటు తెలంగాణ నుంచి దివిత్ రెడ్డి (9సంవత్సరాల వయసు), కేశవన్ తమిళనాడు, కూడా సమాన పాయింట్లతో ఛాంపియన్షిప్ కోసం తలబడుతున్నారు. స్పార్క్ చెస్ అకాడమీ వారు ఆర్గనైజర్‌గా ధనేకుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వారు స్పాన్సర్‌గా ది విజయవాడ చెస్ అసోసియేషన్, ఆంధ్ర చెస్ అసోసియన్ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల క్లాసికల్ ఈవెంట్లో ప్రపంచవ్యాప్తంగా నాలుగు దేశాలు పాల్గొన్నాయి.

చెస్ ఆడుతున్న క్రీడాకారులు

జ్వరాల నేపథ్యంలో వైద్య శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కీర్తి రాయునిగూడెంలోని పోరాట నగర్‌లో అధిక సంఖ్యలో ప్రజలు జ్వరాల బారినపడిన సందర్భంగా గ్రామంలోని ఎంపియుపి పాఠశాలలో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. తొమ్మిది వైద్య బృందాలు 367 ఇంటింటి సర్వే ద్వారా మొత్తం 1,356 మందికి సర్వే నిర్వహించినట్లు చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సునీల్ తెలిపారు. లార్వా గుర్తింపు సర్వే నిర్వహించామన్నారు. గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌ల సమన్వయంతో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతిబాబు ఈ ప్రాంతాన్ని సందర్శించి వైద్య, పంచాయతీ సిబ్బందికి, గ్రామంలోని ప్రజలు జ్వరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ, సబ్ యూనిట్ అధికారులు, ఎం.ఎల్.హెచ్.పిలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



పీర్ల సంబరాలు

ప్రజాశక్తి - నందిగామ : కులమత బేధాలకు అంతీతంగా అంగరంగ వైభవంగా జరుగుతున్న మొహరం పీర్ల పండుగ సంబరాలు వీర్లపాడు మండలం పెద్దాపురంలో నిర్వహిస్తున్నారు. శనివారం 7వ శరగత్ సందర్భంగా జరగవలసిన కార్యక్రమాలని అంగరంగ వైభవంగా జరుపడానికి కమిటీ సభ్యులు సన్నాహాలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 9 సెరగత్ సోమవారం నిర్వహించేందుకు నిర్ణయించారు. కమిటీ సభ్యులు ప్రతినిధులుగా గట్ షేక్ నాగుల్ మీరా, గోపి సాహెబ్, మస్తాన్, ఖాసీం, జాన్ సైదా, యాసిన్, నాగ, కొండ వ్యవహరిస్తున్నారు. ఈ పండుగలో సుప్రీం లేఅవుట్ అండ్ అపార్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సలీం పాషా అతిథిగా పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలిపారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గ రెసిడెన్సీ, భవానీపురానికి చెందిన బాడిత శంకర్‌రావు, కుటుంబ సభ్యులు రూ.1,01,116లను ఆలయంలో జరిగే నిత్యాన్నదానానికి విరాళంగా అందజేశారు. శనివారం ఆలయ సహాయ కార్యనిర్వాహనాధికారి రమేష్‌ను కలిసి అందజేశారు. అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఎఇఒ ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

ఉపాధ్యాయులు సమాజానికి మార్గనిర్దేశకులు

● సుమతికుమారి అభినందన సభలో వక్తలు



సుమతి కుమారి రాఘవులు దంపతులను సత్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉపాధ్యాయ వృత్తిని ఉద్యోగంగా కాకుండా సామాజిక బాధ్యతగా నిర్వహించిన సుమతికుమారీ అభినందనీయులని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వరరావు తెలిపారు. శనివారం అవనిగడ్డలోని ఎస్‌బికే గ్రంథాలయంలో ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయురాలు కే సుమతికుమారి ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ వృత్తిని సామాజిక బాధ్యతతో నిర్వహిస్తారన్నారు. ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాల్లో భాగస్వాములు కావడంతో పాటు భావిభారత పౌరులను కూడా తీర్చిదిద్దే బాధ్యతను నిర్వహించడం సంఘం గొప్పతనంగా తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులు అన్నారు. దేశాన్ని అభివద్ధి పథంలోకి తీసుకు వెళ్లాలన్న అదో పాతాళానికి నెట్టాలన్న ఉపాధ్యాయులకే ఆసక్తి ఉందన్నారు. విద్య వ్యవస్థలో పాలకులు తీసుకువస్తున్న సంస్కరణలు వల్ల టీచర్లు తీవ్ర ఒత్తిళ్ల ఎదుర్కొంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి జే లెనిన్ బాబు మాట్లాడుతూ సుమతి కుమారి 41 సంవత్సరాలు ఉపాధ్యాయ వత్తిలో పనిచేయడం సామాన్యమైన విషయం కాదన్నారు. ఈ కాలంలో ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా ఆమె తీర్చిదిద్ది ఉంటారని చెప్పారు. పేద మధ్యతరగతి వర్గాలు చదివే ప్రభుత్వ పాఠశాలల ఉనికి ప్రమాదంలో పడిందని విద్యా వ్యవస్థను నాశనం చేసే పాలకులు తీసుకునే నిర్ణయాలను తీవ్రస్థాయిలో వ్యతిరేకించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సుమతి కుమారి రాఘవుల దంపతులను శాలువలు పూలదండలతో ఘనంగా సత్కరించారు. విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయుడు కాజా రాజశేఖర్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి జే గోపాలకష్ణ, ఎన్ వెంకటేశ్వరరావు, ఎల్ సుభాషిని, మాజీ ఎంపీపీ దిడ్ల ప్రసాద్, ఎల్ఐసి విశ్రాంతి డిఓ డివి రావు, యుటిఎఫ్ నాయకులు జీవేంద్రరావు, ఎన్ఎన్ స్వామి, సింహాద్రి శ్రీనివాసరావు పలు ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టండి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం : వర్షాకాలం ప్రారంభ మైన దృష్ట్యా గ్రామాల్లో అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం పొంచి ఉన్నందున తక్షణమే అన్ని గ్రామాలలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని డ్రైనేజీల్లో పూడిక తీసి మురుగునీరు పారుదల అయ్యేలా చూడాలన్నారు. రోడ్ల వెంట మురుగునీటి కుంటల్లో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియావంటి అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున దోమల నివారణ పై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలన్నారు. నీటి కాలుష్యాన్ని నివారించి, సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల వెంట చెత్త చెదరం లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని సూచించారు. ఆరోగ్యశాఖ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వెంకట్రావ్ ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దష్టికి తీసుకురావాలని అన్నారు.

సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ మండలంలో ప్రభుత్వం సెలవు రోజులలో కుడా తరగతులు నిర్వహిస్తున్న కళాశాల, పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని గుడివాడ పట్టణం ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సమీర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెలవు రోజులలో తరగతులు నిర్వహించి మార్కుల కోసం, ర్యాంకుల కోసం విద్యార్థులను చదువు అనే పేరుతో మానసికంగా నైతికంగా ఒత్తిడికి గురిచేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్నా జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులు డీఈఓ, ఆర్ఐఓలు ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతున్నారన్నారు. జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు సలీం, విద్యార్థులు పాల్గొన్నారు.

సెలవు దినాలలో విద్యార్థులకు కళాశాల నిర్వహించిన దృశ్యం

వర్షంతో రైతుల్లో ఆనందం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో శుక్రవారం రాత్రి భారీ వర్షపాతం నమోదయింది. రాత్రి 12 గంటల నుండి శనివారం ఉదయం 9 గంటల వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కొరయడంతో పల్లపు ప్రాంతాలన్నీ జలమయ మయ్యాయి. జులై నెలలో అధిక వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు చెప్పినట్లుగానే దివిసీమలో 15 సెంటీమీటర్ల వరకు కోడూరులో అత్యధిక వర్షపాతం నమోదయింది. దీనితో రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటివరకు కాలువలకు సాగునీరు విడుదల చేయకపోవడంతో నిరాశతో ఉన్న రైతులకు ఈ వర్షాలు ఊరటనిస్తున్నాయి. నారుమడులు పోసుకునేందుకు రైతులు సిద్ధపడుతున్నారు. మరోవైపు ఆదివారం దివిసీమలోని ప్రధాన కాలువలకు పట్టిసీమ నీటిని విడుదల చేయను ఉండటంతో రైతులు సాగుకు సమాయత్తమవుతున్నారు. కాలువ నీరుకు వర్షం కూడా తోడైతే సాగు సజావుగా జరిగే అవకాశం ఉంది.

ఇది చెరువు కాదు... రహదారే

వర్షాలకు చెరువును తలపిస్తున్న రహదారి

మొవ్వ మండలం అయ్యంకి గ్రామం నుండి మొవ్వ వరకు గల ప్రధాన రహదారి గత కొన్ని సంవత్స రాల నుండి పెద్దపెద్ద గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. శుక్రవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు గుంతలలో పడి పలువురు వాహన దారులు గాయాల పాలవుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రజాశక్తి-మొవ్వ

రహదారిపై భారీ గోతులు పడిన దృశ్యం

సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

కౌలు రైతులకు కార్డులివ్వాలని సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కంకిపాడు : కౌలు రౌతులకు రుణాల మంజూరులో భూ యజమాని సంతకం తప్పనిసరి నిబంధన ఎత్తివేయాలని కోరుతూ ఏపీ కౌలు రైతు సంఘం కంకిపాడు మండలం, ఉప్పులూరు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సంతాకాలు సేకరించారు. ఈసందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు మాట్లాడుతూ కౌలు కార్డు లేకపోవడం వలన కౌలు రైతులకు ఎలాంటి సహకారం అందటం లేదని, అందువలన కౌలు కార్డుల ప్రక్రియను సరళతరం చేసి వాస్తవ సాగుదారులందరికీ కౌలు కార్డులు ఇవ్వాలని కోరారు. రైతు, కౌలు రైతు సంఘాలు పోరాడి సాధించుకున్న కౌలు రైతుల చట్టాన్ని గత ప్రభుత్వం రద్దుచేసి, కౌలు కార్డు కావాలంటే యజమాని సంతకం తప్పనిసరి చేయటం వలన కార్డులు ఎవరికి రావడం లేదన్నారు. అందువలన కొత్త ప్రభుత్వం తగు రీతిలో ఆలోచించి సిసిఆర్ సి చట్టాన్ని రద్దు చేసి కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం గ్రామ నాయకులు ఎం చంటిబాబు, దొండపాటి సాంబయ్య, వి రమేష్, టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మారెడ్డి విద్యార్థినికి ట్రిపుల్ ఐటిలో సీటు

విద్యార్థిని శ్రీవిద్య

ప్రజాశక్తి-బంటుమిల్లి : మండలం లోని కొమ్మారెడ్డి పాఠశాలకు చెందిన విద్యార్థిని విఎల్ఎన్ శ్రీవిద్య ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. శ్రీవిద్య ఈ సంవత్సరం జరిగిన ఎస్ఎస్సి ఫలితాల్లో 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరచింది. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ శ్రీవిద్య భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. స్కూల్ సెక్రెటరీ, కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ , డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య స్కూల్ హెచ్ఎం ఎన్. శ్రీనివాసరావు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

నేడు బందరులో 'ప్రజాదర్బార్'

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నంలో ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి కొల్లు రవీంద్ర ఈ నెల 14న ఆదివారం పార్టీ నియోజక వర్గ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నట్టు మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. ప్రజాదర్బార్లో మంత్రి రవీంద్రను కలిసి అర్జీలు ఇచ్చే వారు ముందుగా 7995932254 నంబర్కి ఫోన్ చేసి టోకెన్ నెంబర్ పొందాలన్నారు. ఉదయం 8 గంటల నుంచి మంత్రి రవీంద్ర టీడీపీ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారన్నారు.

ముంబయి వెళ్లిన సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-గన్నవరం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు వెలగపూడి సీఎం కార్యాలయం నుండి హెలికాప్టర్‌లో గన్నవరం విమానాశ్రయంకి శనివారం వచ్చారు. గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ముంబైకి బయలుదేరి వెళ్లారు. ముఖేష్ అంబానీ కుమారుడి వివాహంలో పాల్గొనేందుకు ముంబాయి వెళ్లారు.

గుంతల రోడ్లతో అవస్థలు

గణపవరం గ్రామంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన మోకాళ్ళ లోతు గోతులు

వెల్లడం అడ్డరోడ్డు వద్ద రహదారి పై పడిన గొయ్యి

ప్రజాశక్తి - మైలవరం : పాలకులు మారిన రహదారుల దుస్థితి మారటం లేదు. రెండేళ్ళుగా మోకాళ్ల లోతు గుంతలతో రహదారులు దర్శనమిస్తున్నాయి. మైలవరం నుండి నూజివీడు, వెల్వడం అడ్డరోడ్డు నుండి గణపవరం మీదుగా విజయవాడ వెళ్లే రహదారిపై పడిన గోతులు వల్ల రహదారులు అస్తవ్యస్తంగా ఉండటంతో వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు. ఈ రహదారుల గుండా నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. ఇటీవల రహదారులపై ఏర్పడిన గోతుల్లో పడి పలు వాహనాలు ఉయ్యాల జంపాల లాగా ఊగుతూ పడిపోయాయి. బస్సులో ప్రయాణించే ప్రయాణికులు సైతం గోతులున్నచోట కుదుపులకు బస్సులో కూర్చోలేని పరిస్థితి. పలు ఇబ్బందులు కుగురవుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రి సమయాల్లో గోతులు కనిపించకపోవడంతో ఆ గోతుల్లో పడి ద్విచక్ర వాహనాదారులు కాళ్లు, చేతులు విరిగిన సంఘటనలు గతంలో చోటుచేసుకున్నాయి. ఇటీవలపడిన వర్షాల వల్ల గోతుల్లో నీళ్ల తటాకాలుగా రహదారులు దర్శనమిస్తున్నాయి. గోతుల్లో పడి వాహనాలు త్వరగా రిపేర్లకు వస్తున్నాయని ద్విచక్ర వాహందారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి గోతులమయంగా ఉన్న రహదారులను మరమ్మత్తులు చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రతులు దహనం చేస్తున్న దృశ్యం

జిఓ ప్రతుల దహనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జిఓ నెంబరు 54ను రద్దు చేయాలని ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సంబంధిత ప్రతులను యుటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం దహనం చేశారు. టీచర్స్ కో ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. యుటిఎఫ్ నాయకులు ఎం.కృష్ణయ్య, జి.పల్లవి, జి.ముక్తేశ్వరరావు, కె.హనుమంతరావు, వి దుర్గాప్రసాద్, ఎస్‌వి.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్‌సిఇలో ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - మైలవరం : 'మెర్న్ ఫుల్ స్టాక్ టెక్నాలజీ' అనే అంశంపై తృతీయ సంవత్సరం విద్యా ర్థులకు అధ్యాపకులకు మూడు వారాల శిక్షణ శని వారంతో ముగిసింది. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఇ, సిఎస్ఎం, ఎఐఅండ్‌డిఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఈ శిక్షణ నిర్వహించారు. ఆర్.అభిషేక్, కె.కిరణ్ బిజ్‌ట్రోన్ సాఫ్టెక్, ప్రయివేట్ లిమిటెడ్ వారు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాపకుల్లో విద్యార్థుల్లో కోడింగ్ నైపుణ్యాన్ని పెంచటానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని, ఐ.టి.ఇండస్ట్రీలో కొత్తగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు విద్యార్థులను తీర్చిదిద్దటానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ అకాడమిక్స్ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, ఆయావిభాగపు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ డి.వీరయ్య, డాక్టర్ ఎస్.జయప్రద డా.ఓ.రమాదేవి, డాక్టర్ వై.విజయ భాస్కర్ రెడ్డి, డాక్టర్ ఎస్.నాగార్జున రెడ్డి, కో ఆర్డినేటర్స్‌గా కె.వెంకటేష్, ఎస్.శ్రీనివాసరెడ్డి, ఎన్.శ్రీనివాసరావు, షేక్.రెజినాబేగం కో కో ఆర్డినేటర్లుగా వ్యవహరించారు.

క్షతగాత్రులకు చెక్కులు పంపిణీ

జగ్గయ్యపేట: అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులకు ఆంధ్రా ఆసుపత్రిలో నందిగామ ఆర్‌డిఒ ఎ.రవీంద్రరావు చెక్కులను శనివారం అందజేశారు. రవికుమార్ విశ్వకర్మ (జార్ఖండ్), అరవింద్ యాదవ్ (యూపీ), శుభం సోమి (యూపీ), జి.కుమార్ (యూపీ), దినేష్ కుమార్ (యూపీ), నాగేంద్ర చౌరాసియా (యూపీ), వివేక్ సింగ్ (బీహార్)లకు సంబంధించి ఏడుగురి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందించారు. ఎపికి చెందిన వారికి ఇప్పటికే పరిహారం అందజేయగా, ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి పరిహారం అందించారు.

జర్నలిస్టుల సమస్యలపై మంత్రికి వినతి

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు అనేక సమస్యలున్నాయని వాటిని తక్షమే పరిష్కరించాలని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని జర్నలిస్టు సంఘ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రధానంగా రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్ట్‌కు ఆక్రెడిటేషన్ మంజూరు చేయాలని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఉచితంగా 200 గజాల స్థలాన్ని కేటాయించాలని, జర్నలిస్టులకు రూ.10 లక్షలు ప్రమాదబీమా వర్తింప చేయాలని, జర్నలిస్టు పిల్లలకు 100శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని, నందిగామ కేంద్రంగా డివిజనల్ పిఆర్‌ఒ అఫీసును ఏర్పాటు చేయాలని పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని జర్నలిస్టు సంఘ నాయకులు మంత్రికి అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ది న్యూ ఇండియన్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పి.మీరాహుస్సేన్ ఖాన్, ఎడిటర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వి.రవిశేఖర్, వివిధ జర్నలిస్ట్స్ సంఘాల రాష్ట్ర నాయకులు కామరాజు గడ్డ వెంకట్రావు, అకుల వెంకటనారాయణ, పఠాన్ సైదాఖాన్, పంగులూరి వెంకట్రావు, తాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జర్నలిస్టులు

ట్యూషన్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : జనవిజ్ఞాన వేదిక, తిరువూరు ఆధ్వర్యంలో తిరువూరు సుందరయ్య కాలనీలో నిర్వహిస్తున్న ట్యూషన్ సెంటర్‌ను విశ్వమానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పి.మస్తాన్‌రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వమానవ సంఘం ఆర్థిక సహకారంతో జనవిజ్ఞానవేదికతో కమిటీ ఆధ్వర్యంలో తిరువూరులో ఐదు ట్యూషన్ సెంటర్లు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం భగత్‌సింగ్ కాలనీ, రాజుపేట, పి.టి.కొత్తూరు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ట్యూషన్ సేనటర్లను మస్తాన్‌రావు సందర్శించి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్.రవీంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు ఎం.హరికృష్ణ, ఎం.సుధాకర్, ఎం.రాంప్ర దీప్, ఎం.నాగేంద్ర ప్రసాద్, పి.శీనయ్య, కె.పాపారావు, ఎస్.డి.శుభాని, ప్రజా సంఘాల నాయకులు బి.వెంక టేశ్వరరావు, చెరుకు సత్యనారాయణ, ఎం.చింతయ్య, ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు.

విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరిలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదానానికి సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం రామాపురం వాస్తవ్యులు గన్నా గుర్వయ్య, లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు పుల్లయ్య రూ.25వేలు, కొత్తగూడెం వాస్తవ్యులు వాసిరెడ్డి విద్యాసాగర్ జ్ఞాపకార్థం ఆయన భార్య శ్రీలక్ష్మి రూ.25వేలు విరాళంగా అందజేశారు. దాతలకు అర్చకులు తిరునగరి రామకృష్ణమా చార్యులు ప్రసాదం అందజేసిన్నట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణా ధికారి నూతక్కి వెంకట సాంబశివరావు తెలిపారు.

విరాళం అందజేస్తున్న దాతల

శ్మశానం ఏర్పాటుకు యత్నం

కోర్టు ఉత్తర్వులతో నిర్మాణం నిలిపివేత

ప్రజాశక్తి - వత్సవాయి : భీమవరం గ్రామపంచాయతీ పరిధిలోని చిల్లకల్లు గోపినేనిపాలెం రహదారిలో ఉన్న తక్షశిల విద్యా మందిర్ పాఠశాల పక్కనే శ్మశాన నిర్మాణానికి కొందరు ప్రయత్నించగా యాజమాన్యం ఆక్షేపిస్తుంది. దీనిపై అధికారులు స్పందించకపోవడంతో చట్టపరంగా చర్యలు చేపట్టింది. చర్యల్లో భాగంగా వేసిన రిట్ పిటిషన్‌కు హైకోర్టు నిర్మాణ పనులను నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాల కరస్పాండెంట్ నామన ఉమామహేశ్వరరావు తరపు న్యాయవాది మంచం సత్య సాయి లీల కోర్టులో వేసిన రిట్ ఫిర్యాదు మేరకు కోర్టు ఈ ఉత్తర్వులను వెల్లడించింది. సుమారు రెండు దశాబ్దాల క్రితం 'చిలుకలు – గోపినేనిపాలెం' రోడ్‌లో నెలకొల్పిన తక్షశిల విద్యా మందిర్ ప్రస్తుతం 500 మంది విద్యార్థులతో హాస్టల్ వసతితో కూడిన హైస్కూల్‌గా కొనసాగుతోంది. ఐదేళ్ల క్రితం పాఠశాల పక్క స్థలాన్ని కొనుక్కున్న వ్యక్తులు అనంతరం దాన్ని శ్మశాన వాటికగా మార్చేందుకు ప్రయత్నించడంతో పాఠశాల యాజమాన్యంతో పాటు తల్లిదండ్రులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో తాత్కాలికంగా పనులు నిలిపివేశారు. తిరిగి గడిచిన నెల రోజులుగా స్మశాన వాటిక ఏర్పాటుకు అవసరమైన భూమి పనులు జరుగుతున్నాయని గమనించిన యాజమాన్యం అధికారులు దృష్టికి విషయాన్ని తీసుకెళ్ళింది. అయినా వారు స్పందించకపోవడంతో హైకోర్టు ద్వారా ఈ రిట్ పిటిషన్ వేసింది. దానికి ఫలితంగా న్యాయమూర్తి నిర్మాణాలను నిలిపివేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. రిట్ పిటిషన్లో జిల్లా కలెక్టర్, తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శి, శ్మశాన నిర్మాణం చేపట్టిన స్థలం యజమానులను పార్టీలుగా చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల మనోభావాలకు వ్యతిరేకంగా ఈ శ్మశాన వాటిక నిర్మాణం ఉందని, కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు రెవెన్యూ అధికారులకు పోలీసు అధికారులకు అందజేయనున్నట్లు ఉమామహేశ్వరరావు తెలిపారు.

మాట్లాడుతున్న సిఐ అశోక్

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో తిరువూరు స్టేషన్ సిఐ అశోక్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీవాహిని ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు, ఆధ్యాపకుల గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన గురించి శనివారం అవగాహన సదస్సు జరిగింది. మిమ్ములను ఉన్నతమైన స్థానాల్లో ఉంచేందుకు తల్లిదండ్రులు ఎంతో కష్టపడి ఇంజినీరింగ్ చదివిస్తున్నారని, కానీ కొంతమంది విద్యార్థులు గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రుల ఆశల్ని మంటగలుపుతున్నారని సిఐ అవేదన వ్యక్తం చేశారు. గంజాయి అమ్మినా, తాగినా చట్టరీత్యా నేరమని, నాన్ బెయిలబుల్ కేసులు నమోదవుతాయని అయన చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రంగా నాగేంద్రబాబు పాల్గొన్నారు.

శ్రీరాం చినబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య సోదరుడు శ్రీరామ్ చినబాబు జన్మదిన వేడుకలు శనివారం వెంకట సన్ని హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శ్రీరామ్ చినబాబుకి వెంకటసన్నీ హాస్పిటల్ చైర్మన్ మార్తి వీరకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ్ చినబాబు జన్మదినాన్ని పురస్కరించుకొని బ్లెడ్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. వెంకటసన్నీ హాస్పుటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. టిడిపి కార్యకర్తలు రక్తదానం చేశారు. హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లెడ్ బ్యాంక్‌ను శ్రీరామ్ జయరాం ప్రారంభించారు.

కుష్టువ్యాధిపై అవగాహన అవసరం : డిఎంహెచ్ఒ

కంకిపాడు మండలం ఉప్పులూరులో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ గీతాబాయి

ప్రజాశక్తి-కంకిపాడు : జాతీయ కుష్టు నివారణా కార్యక్రమంలో భాగంగా కంకిపాడు మండలం ఉప్పులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి లక్షణాలు కలవారిని గుర్తించటం పై ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. జి. గీతాభాయి హాజరై మాట్లాడారు. కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం లో భాగంగా జూలై 18 వ తేదీ నుండి ఆగస్టు 2వ తేదీ వరకు ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహిస్తారన్నారు. చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, పొడలు, లావుగా మారిన, నొప్పితో కూడిన నరములు, నరములు తిమ్మిర్లు , నొప్పిలేని పుండ్లు, తదితర లక్షణాలు కలవారిని గుర్తించి వెంటనే పరీక్షల నిమ్మిత్తం ఆరోగ్య కేంద్రానికి పంపటం ద్వారా వ్యాధిని వెంటనే గుర్తించటం ద్వారా పూర్తి చికిత్స చేకూరుతుందని తెలిపారు. వీటితో పాటు వర్షాకాలం లో తప్పనిసరిగా ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పరిశుభ్రత, దోమల వలన వచ్చే వ్యాధులు, నివారణ చర్యలు తదితర అంశాలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.సంతోష చంద్రిక, డా.సుధా ప్రసుజా, డిపిఎంఒ శ్రీనివాసరావు, ఎంపిహెచ్ఇఒ శ్రీనివాసరావు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ప్రతిఒక్కరూ కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, సరైన వైద్యం తీసుకుని కుష్టు వ్యాధిని నిర్మూ లించాలని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ టి.సాయి ప్రసన్న అన్నారు. తోట్లవల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరికి కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సాయి ప్రసన్న సూచించారు. శనివారం పీహెచ్సీ కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి ఆమె అవగాహన కార్యక్రమం నిర్వహించి, కుష్టు వ్యాధి లక్షణాలు పట్ల అవగాహన కల్పించారు. ఈనెల 18 నుంచి 15 రోజులపాటు గ్రామాల్లో సర్వే నిర్వహించి కుష్టు వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి తెలిపారు. ఈ సర్వేలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి సరైన మందులను అందించాలని తెలిపారు. లెప్రసీ నోడల్ సూపర్వైజర్ కే. అనిల్ కుమార్, పి హెచ్ ఎన్ కే పద్మావతి, ఎం పి హెచ్ ఎస్ రోహిణి,అన్ని గ్రామాల ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ఈ పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో...

పడకేసిన పారిశుద్ధ్యం

ప్రజాశక్తి-తాడేపల్లి : రాజధానిలో భాగమైన పెనుమాకలో పారిశుధ్యం పడకేసింది. ఫలితంగా పేదలు నివశించే పలు ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. అనేక మంది కీళ్ల నొప్పులు, జ్వరాలు, అతిసార లక్షణాలతో బాధపడుతున్నారు. గత నాలుగైదు రోజుల నుంచి ఈ పరిస్థితి నెలకొంది. శనివారం జిల్లా మలేరియా సహాయ అధికారి శ్రీమన్నారాయణ యర్రబాలెం సబ్ సెంటర్ ఆరోగ్య సిబ్బంది పెనుమాక చేరుకుని బాధితుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ పెనుమాకలో జరిగిన సంఘటనపై ఎవరూ భయపడాల్సిన పని లేదని చెప్పారు. ప్రజలకు వైద్యసేవలు అందించడానికి అన్ని ఆధునిక పరికరాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మలేరియా పరీక్షలు నిర్వహించడానికి నిముషాల్లో ఫలితం రాబట్టడానికి కిట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇంటి ఆవరణలో, డాబాలపై వర్షం నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని చెప్పారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బాధితులకు మందులు పంపిణీ చేశారు.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి మంగళగిరి : రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి (2024-2025) నూతన అధ్యక్షుడిగా గాజుల శ్రీనివాసరావు, కార్యదర్శిగా అందె మురళీమోహన్, కోశాధికారిగా వడ్లమూడి శ్రీనివాసరావు నియమితులైనట్లు క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ అందె రేవంత్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో రేవంత్ వివరాలు వెల్లడించారు. రోటరీ క్లబ్ ట్రైనర్ అనిల్ చక్రవర్తి ఇసునూరు మాట్లాడుతూ నూతన రోటరీ క్లబ్ కార్యవర్గం ఆదివారం సాయంత్రం లిటిల్ విలేజ్ ఫంక్షన్ హాలులో ప్రమాణస్వీకారం చేయనున్నట్లు చెప్పారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేపట్టిన మరుసటి రోజు సోమవారం ఉదయం మంగళగిరి వీవర్స్ కాలనీలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. సమావేశంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కార్యదర్శి అందె మురళీ మోహన్, కోశాధికారి వడ్లమూడి శ్రీనివాసరావు, సర్వీసు ప్రాజెక్టు డైరెక్టర్ కాపరౌతు సుందరయ్య పాల్గొన్నారు.

కెఎల్ వర్సిటీలో ముగిసిన గణిత సదస్సు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ : కెఎల్ డీమ్డ్ యూని వర్శిటీలో నాలుగవ అంత ర్జాతీయ గణిత విభాగ సదస్సు శనివారం ఘన ంగా ముగిసింది. ఈ సద స్సుకు ఏపీ స్కిల్ డెవలప మెంట్ కార్పొరేషన్ చీఫ్ జనరల్ మేనేజర్ (టెక్నికల్) డాక్టర్ జి. రవి ముఖ్య అతిథిగా హాజరై ఇంజనీరి ంగ్‌లో గణితం యొక్క ఆవశ్యకతను ఇతర విభాగాలతో అనుసంధానమైన సమస్యల మీద ప్రసంగించారు. పంజాబ్‌లోని జలందర్‌లోని ఎన్ఐటి లోని మ్యాథమెటిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ శివరాజ్ మాట్లాడుతూ మెషిన్ లెర్నింగ్ అప్లికేషన్‌ల ద్వారా జీట్ మరియు మాస్ ట్రాన్స్‌ఫర్‌పై పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. కేరళ విశ్వవిద్యాలయం, కేరళలోని గణితశాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ సురేష్ సింగ్ సమాచార సిద్ధాంతంపై ప్రసంగం చేశారు. పోస్ట్ లంచ్ సెషన్‌లో, ప్రతినిధులందరూ హైబ్రిడ్ మోడ్ ద్వారా తమ పరిశోధన ఫలితాలను సమర్పించారు. తమిళనాడులోని సవీత విశ్వవిద్యాలయంలోని మ్యాథమెటిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కృష్ణ కుమార్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ మరియు సైన్స్ విభాగాలలో పైథాన్ ప్రోగ్రామింగ్ అప్లికేషన్‌లతో డేటా అనలిటిక్స్‌పై ఉపన్యాసం ఇచ్చారు. డాక్టర్ కుమార్ ప్రతినిధులందరికీ పైథాన్ ప్రోగ్రామింగ్‌పై ప్రయోగాత్మకంగా తెలియజేసి విద్యార్థుల సందేహాలను నివృతిచేశారు.కార్యక్రమంలో వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ బి.నాగేశ్వరరావు, డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ బివి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్య అతిథి జి.రవిని సత్కరిస్తున్న ఆచార్యులు

ఘరానా మోసం

ప్రజాశక్తి మంగళగిరి :మంగళగిరి పట్టణంలో టీడ్కో గృహాలలో బ్యాంకు లోన్ల పేరుతో మహిళలను బురిడీ కొట్టించిన గుంటూరుకు చెందిన కిలేడీ లేడీ ఉదంతం శనివారం వెలుగు చూసింది. తన పేరు కొండవీటి శైలజ అని తాను లోన్లు ఇప్పిస్తానని రూ.3వేలు కడితే రూ.2లక్షల లోను ఇప్పిస్తానని, టిడ్కో గృహాల్లో నివాసముంటున్నవారిని నమ్మించింది. దాదాపు 80 మంది మహిళల నుండి రూ.3వేలు చొప్పున వసూలు చేసుకుని పరారయ్యింది. బాధితులు తాము సరోజ చేతిలో మోసపోయామని గుర్తించి లబోదిబో మన్నారు. అనంతరం మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఎంఇఒ-2 సంఘం రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు : ఎంఇఒ-2 సంఘం నూతన రాష్ట్రకార్యవర్గం ఎన్నికైంది. శనివారం స్థానిక అరండల్‌పేటలోని గీతారీజెన్సీలో సంఘం రాష్ట్ర స్థాయి విద్యాసదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, సిహెచ్.సుభాష్‌చంద్రబోస్, ఎపిటిఎఫ్ 1938 రాష్ట్ర కన్వీనర్ జి.కృష్ణ, ఎన్‌టిఎ నాయకులు టిఎల్‌విఎస్ రవికుమార్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులుగా టి.వి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఆర్.సుబ్బారావు, ట్రెజరర్‌గా కె.కొండారెడ్డి, సహాధ్యక్షులుగా హెచ్.గురుప్రసాద్, మహిళా కార్యదర్శి రమామణి, గౌరవాధ్యక్షులుగా ఎస్‌విసిహెచ్. సుబ్రహ్మణ్యం, అదనపు ప్రధాన కార్యదర్శిగా మోకా ప్రకాష్, మదన్, వై.వెంకటేశ్వరరెడ్డి, సలహా డాక్టర్ రామచంద్ర ఎన్నికయ్యారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - మంగళగిరి : నంద్యాల జిల్లా పగిడియాల మండలం, ముచ్చుమర్రి గ్రామానికి చెందిన వాల్మీకి బోయ బీసీ బాలిక వాసంతి పై హత్యాచారానికి పాల్పడ్డ దుర్మార్గులను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్కులో ఆడుకుంటున్న అన్నెం పున్నెం ఎరుగని 9 ఏళ్ల బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారం-ఆపై హత్య చేసి, కాలువలో పడేసామంటున్న ఆ మానవ మృగాలపై చట్టపరమైన గట్టి చర్యలు గైకొనాలన్నారు. శోకసంద్రంలో మునిగిపోయిన వాసంతి కుటుంబ సభ్యులను, ప్రభుత్వ పెద్దలు వెంటనే కలిసి, పరామర్శించి, ఓదార్చా లన్నారు. ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

జిల్లా కోర్టులో స్టాంప్ వెండర్‌ను నియమించాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నం జిల్లా కోర్ట్ ప్రాంగణం లో స్టాంప్ వెండర్ లేక జిల్లాలో వివిధ ప్రాంతాలు నుండి మచిలీపట్నం వచ్చే, స్థానిక న్యాయవాదులు కక్షిదారులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నా జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం అత్యంత విచారకరమని మచిలీపట్నం న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. శనివారం మచిలీపట్నం లో విలేకరులు తో మాటలాడుతూ కష్ణ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి లిటిగేషన్ నిమిత్తం మచిలీపట్నం వస్తున్న కక్షిదారులకు మరియున్యాయవాదులకు కోర్ట్ ఫీజ్ స్టాంప్లు, అడ్వకేట్స్ వెల్ఫేర్ స్టాంపులు అందుబాటులో లేకపోవడం వలన సకాలంలో వారి దావాలు, ఫిర్యాదులను దాఖలు చేసుకోలేకపోతున్నారని బాలాజీ తెలియజేశారు. జిల్లా ముఖ్య కేంద్రంలో 13 కోర్టులు వినియోగదారుల ఫోరమ్, జాయింట్ కలెక్టర్ కోర్ట్ లు ఉన్న జిల్లా కోర్టు స్టాంప్ వెండర్ జిల్లా కోర్టు ప్రాంగణంలో కాకుండా ఇతర ప్రాంతాల్లో ఉండటం వలన న్యాయవాదులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే జిల్లా కోర్టులో కక్షిదారులుకి న్యాయవాదులకు అందుబాటులో ఉండే విధంగా స్టాంప్ వెండర్ని ఏర్పాటు చేయాలని, జిల్లా ముఖ్య కేంద్రంలో జరుగుతున్న స్టాంపుల బ్లాక్ మార్కెట్ను అరికట్టాలని బాలాజీ జిల్లా అధికారులు కోరారు.

అదనపు చార్జీలను తగ్గించాలి

ప్రజాశక్తి - గుడివాడ : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను అనేక పేర్లతో విపరీతంగా చార్జీలను పెంచడం జరిగిందని ఆ చార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. గుడివాడ సుందరయ్య భవనంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ట్రూ అప్ చార్జి, సర్దుబాటు చార్జీలు అదనంగా విద్యుత్తు వాడటానికి రకరకాల పేర్లతో విద్యుత్తు చార్జీలు పెంచడం జరిగిందన్నారు. ఈ విధానం వల్ల పేద, మధ్యతరగతి వర్గాలు అనేక ఇబ్బందులు పడ్డారు కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పుడు విద్యుత్ చార్జీలను నియంత్రిస్తామని ఇప్పుడు వచ్చిన అధికార కూటమి ప్రకటించిందన్నారు. కాబట్టి ఇప్పుడు విద్యుత్ చార్జీలలో ఉన్న ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, ఎనర్జీ చార్జీల పేర్లతో ఉన్న అదనపు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

సినిమాటోగ్రఫీ మంత్రితో 'మా ఎపి' భేటీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : ఆంధ్రాలోనే చిత్రసీమను అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని 'మా ఎపి' అధ్యక్షులు, దర్శకులు దిలీప్ రాజా పేర్కొన్నారు. రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేష్‌ను శనివారం సెక్రటేరియట్‌లో ఆయన ఛాంబర్లో కలసి చిత్రసీమలో మౌలిక సదుపాయాల కల్పనపై చర్చలు జరిపినట్లు దిలీప్ రాజా తెలిపారు. ఎపి మూవి ఆర్టిస్ట్ అసోసియేషన్, 24 విభాగాలు యూనియన్ ప్రతినిధులతో కలసి మంత్రితో మాట్లాడామన్నారు. ఈ సందర్భంగా దిలిప్‌రాజా మాట్లాడుతు అమరావతి సినిమా స్టూడియోస్ పేరిట 100 ఎకరాల్లో అమరావతిలోనే స్టూడి యోను నిర్మించాలని ప్రతిపాదన చేశామన్నారు. రాజ మండ్రి, విశాఖపట్నం, తిరుపతిలో కూడా స్టూడియోలు నిర్మించుకునేందుకు ఆసక్తి చూపిన నిర్మాతలను ప్రోత్సహించాలని కోరామన్నారు. కనీసం 10 బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుకూలంగా పర్మిషన్లను గ్రాంట్ చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. దర్శకనిర్మాతలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు అమరావతి పరిసర ప్రాంతాల్లో నివేశనా స్థలాలను కేటాయించాలని కోరామన్నారు. ఆంధ్రాలో 1090 తెలంగాణలో 485 సినిమా థియేటర్లను మూతపడకుండా ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని కోరామన్నారు. ఆంధ్రలో సిని పరిశ్రమ అభివృద్ధి మాత్రమే తమ ఏకైక అజెండా అని స్పష్టం చేశామన్నారు. సినిమాటోగ్రఫీ చట్టం 1952 మేరకు రాష్ట్రానికున్న స్వయం ప్రతిపత్తిలో ఆంధ్రాలోనే సిని పరిశ్రమను అభివృద్ధి చేయాలని 'మా-ఎపి' రూపొం దించిన ప్రతిపాదనను మంత్రికి అందజేసినట్లు చెప్పారు.

అల్ట్రాటెక్ బాధితులకు న్యాయం దక్కేనా ?

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం కార్మికుల జీవితాలను బుగ్గిపాలు చేసింది. బూదవాడ గ్రామాన్ని బూడిదపాలు చేసింది. ఇప్పటికి ముగ్గురి జీవితాలను బలితీసుకుంది. 13 మందిని తీవ్ర గాయాలపాలు చేసింది. ఈనెల 7న యాజమాన్యం నిర్లక్ష్యం ఫలితంగా ఫ్యాక్టరీ సైక్లోన్ పైప్‌లైన్ పేలడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. సైక్లోన్ పైప్‌లైన్ లీకేజి విషయమై అనేకసార్లు యూనిట్ హెడ్, సెక్షన్ హెడ్ దృష్టికి కార్మికులు తీసుకెళ్లినా పట్టించుకోలేదు. ఫలితంగానే ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఫ్యాక్టరీల శాఖ, బాయిలర్ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేయకపోవడం కూడా ఇందుకు కారణంగా కనిపిస్తోంది. ఇప్పటికి ముగ్గురు చనిపోయినా ఫ్యాక్టరీ యజమాన్యంపై పోలీసులు హత్య కేసు నమోదు చేయలేదు. అధికారులు యాజమాన్యం కొమ్ముకాస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో యాజమాన్యాలకు అండగా ఉంటూ, కార్మికుల భద్రతను గాలికి వదిలేస్తున్నాయి. దీంతో విధులకు వెళ్లిన కార్మికులకు రక్షణ లేకుండా పోతోంది. పరిశ్రమల్లో రక్షణా చర్యలు లేకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఫ్యాక్టరీల నిర్వహణా చట్టాన్ని, కార్మికుల భద్రతా చర్యలను సంబంధిత యాజమాన్యాలు పూర్తిగా గాలికొదిలేశాయి. ఫ్యాక్టరీల పర్యవేక్షణాధికారుల తనిఖీలు, పర్యవేక్షణ మచ్చుకైనా కనిపించడం లేదు. ఏదేని ప్రమాదం జరిగి, కార్మికులు మృత్యువాతపడిన సందర్భాల్లో ఒకటి, రెండు రోజులు అధికారుల హడావుడి తప్ప మిగిలిన రోజుల్లో పూర్తిగా విస్మరించడంతో ఫ్యాక్టరీల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి.

7 వీక్షణం

కనీసమైన జాగ్రత్తలు, ఫ్యాక్టరీ చట్టం నిబంధనలు అమలు మచ్చుకైనా కనిపించడం లేదు. అల్ట్రాటెక్ సిమెంట్స్ లాంటి నిబంధనలు పాటించని ఫ్యాక్టరీలు ఎన్‌టిఆర్ జిల్లాలో కోకొల్లలుగా ఉన్నాయని, ఫలితంగా ఇటీవల కాలంలోనే అనేక మంది కార్మికులు మృత్యువాత పడిన సంఘటనలను కార్మిక సంఘాల నేతలు, బాధిత కుటుంబాలు వెల్లడిస్తున్నారు. మొన్నటి వరకు ఉమ్మడి కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లాలో ఉన్న అక్కిరెడ్డి గూడెం ఫార్మా కంపెనీలో జరిగిన ఘోరమైన ప్రమాదంలో ఏకంగా ఏడుగురు మృత్యువాతపడిన సంఘటన ఆ నాడు తీవ్ర సంచలనం సృష్టించింది. అలాగేగతంలో పరిటాల లైట్ వైట్ బ్రిక్స్ ఫ్యాక్టరీలో యాక్సిడెంట్ జరిగిన ఒక కార్మికుడు మృతి చెందాడు. యంత్రాల మధ్యలోనే కార్మికులు ప్రాణాలు వదులుతున్నారు. ఫ్యాక్టరీల్లో ఎటువంటి ఆడిట్ ఉండటం లేదు. జిల్లాలోని పలు సిమెంట్ ఫ్యాక్టరీలు, ఫార్మా, ఇంజినీరింగ్, విత్తనాల తయారీ, ఇథనాల్ ఫ్యాక్టరీ ఇలా జిల్లాలో అనేక ఫ్యాక్టరీలు నడుస్తున్నాయి. వీటన్నింటిలో సుమారు 75 వేలకు పైగా కార్మికులు పని చేస్తున్నారు. కార్మికుల శ్రమ దోపిడీ విపరీతంగా జరుగుతుంది. వేతనాలు అతి తక్కువుగా ఇస్తారు. పని గంటలుండటం లేదు. పర్యవేక్షించాల్సిన అధికారులు కన్నెత్తి కూడా చూడని వైనంగా తయారయింది. కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చినఫ్యాక్టరీ చట్టం సవరణల ప్రకారం అధికారుల తనిఖీ ఫవర్స్‌కుతాళాలేసినట్లుగా మోడీ ప్రభుత్వం చట్టాన్ని తీసుకురావడం జరిగింది. పని చేసే కార్మికులకు అనుకూలంగా లేక, శ్రమదోపిడీ చేసే యాజామాన్యానికి అనుకూలంగా ఫ్యాక్టరీ చట్టాలు రూపొందుతున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలతో ఫ్యాక్టరీల యాజమాన్యాలు అడ్డగోలుగా ఫ్యాక్టరీలను నిర్వహిస్తున్నారు. కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోయినా, వారి కుటుంబాలు వీధుల పాలయినా తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించడం బాధాకరం.

- డి.ఎస్.ఆర్.వి.ప్రసాద్

మ్రికండ లగ్జరీ వెడ్డింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : చేనేత కళాకారులను ప్రోత్సహించేందుకు నగరవాసులకు సరికొత్త శ్రేణి వస్త్రాభరణాలు ఒకే వేదికపై అందుబాటులో ఉంచేందుకు ఔత్సాహిక యువ వ్యాపారవేత్తలు నల్లూరు కోమల అభిరామి, నల్లూరు చరిత ఆధ్వర్యంలో గురునానక్ రోడ్లోని ఎన్ఏసి కల్యాణ వేదికలో మ్రికండ లగ్జరీ వెడ్డింగ్ ఎక్సిబిషన్ సీజన్ 3ని ఏర్పాటు చేశారు. రెండు రోజుల ఎక్సిబిషన్‌ను జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి, నల్లూరు మాధవిలత, నల్లూరు చరిత శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను తిలకించారు. చేనేత వస్త్రాలు, కాటన్, జరీ, సిల్క్, బెనారస్, కంచి ఇలా విభిన్న శ్రేణి చీరలు, డ్రెస్సులు, డ్రెస్ మెటీరియల్స్ ప్రదర్శనలో కొలువుతీరాయి. మగువల అందానికి మరింత మెరుగులు దిద్దే ఆభరణాలు అనేకం ఉన్నాయి. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజల్లో ఉత్సాహం వచ్చిందని, ఎప్పుడైతే ప్రజల ఆదాయం పెరుగుతుందో, కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందని చెప్పారు. దీనివల్ల వ్యాపారాలు పెరుగుతాయి, ప్రభుత్వానికి పన్నులు సమకూరడంతో పాటు, ప్రజలు ఆనందంగా ఉంటారని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేశినేని జానకి మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన చీరలు ఈ ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ఒక్కో చీర నేయడానికి మూడు నెలలు పడుతుందని, వారి ఉత్పత్తులను కొనుగోలు చేస్తే కళ అన్నది బతుకుతుందని, వారికి ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. నిర్వాహకురాలు నల్లూరు చరిత మాట్లాడుతూ రెండు సీజన్లకు నగరవాసుల నుంచి విశేష స్పందన లభించిందని అన్నారు. సరికొత్త వస్త్రశ్రేణితో మూడో సీజన్ ఎక్సిబిషన్ ను ఏర్పాటు చేశామని చెప్పారు. మొత్తం 60 స్టాల్స్ ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ఈ ప్రదర్శన ఆదివారం కూడా ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఉంటుందన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభించి తిలకిస్తున్న గద్దె అనురాధ, తదితరులు

వర్షాలతో మెట్ట రైతుల్లో హర్షాతిరేకాలు

ప్రజాశక్తి కంచికచర్ల : రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో మెట్టపంటలకు ఆశాజనకంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మెట్ట పంటలకు తోడు మాగాణి పంటలసాగుకు వరి నారుమళ్ల పోయటానికి రైతులు సిద్ధమౌతున్నారు. గురువారం రాత్రి నుండి జల్లులు కురుస్తున్నాయి. శుక్రవారం రాత్రి నుండి శనివారం రాత్రి వరకు ముసురుపట్టి జిల్లా వ్యాప్తంగా దఫదఫాలుగా జల్లులు కురిశాయి. శనివారం ఉదయం వరకు నందిగామ డివిజన్‌లోని 7 మండలాల్లో 67.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. గడచిన 24 గంటల్లో నందిగామలో 11.0 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. వత్సవాయిలో 13.2, జగ్గయ్యపేటలో 5.5, పెనుగంచిప్రోలులో 14.2, వీరులపాడులో 10.2, కంచికచర్లలో 8.2, చందర్లపాడులో 5.4 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు. కంచికచర్ల, వీరులపాడు, ప్రాంతంలో తొలకరిలో మెట్ట పంటగా పెసర, మొక్కజొన్న, మినుము పంటలు సాగుచేశారు. పెసర 4 వేల ఎకరాలు, మొక్కజొన్న 4 వేల ఎకరాలు సాగుచేశారు. ప్రధాన వాణిజ్య పంటగా 15 వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. ప్రస్తుతం ఋతుపవనాల ప్రభావంతో పాటు, అల్పపీడన ప్రభావంతో అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో విత్తనాలు మొలకెత్తి పంటలు ఏపుగా పెరిగి ఆశాజనకంగా ఉన్నాయని రైతులు అంటున్నారు. పెసర, పత్తి పొలాల్లో కలుపు మొక్కలు పెరగకుండా కూలీలతో కలుపు తీయిస్తున్నారు. ఆ పనులు పూర్తయ్యాక పంటలకు కాంప్లెక్స్ ఎరువులను బలం మందుగా వేయటానికి రైతులు సిద్ధమౌతున్నారు. నందిగామ, డివిజన్ పరిధిలో ఎత్తిపోతల పథకాలు, వాగులు, ఆయకట్టు పరిధిలో మాగాణి పంటల సాగుకు నారుమళ్ల పోయటానికి రైతులు సిద్ధమౌతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో ధ్వంసమైన రోడ్లలో గుంతల్లో నీరునిలబడి ప్రమాదకరంగా తయారయ్యాయి. కంచికచర్లలో నెహ్రూ సెంటర్‌లో ప్రధాన రహదారి ధ్వంసమై వర్షం నీరు నిలబడి మరింత గోతులు పడటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

రోడ్లపై గుంతల్లో నిలిచిన వర్షపు నీరు

పెసరపంట

సమాధాన్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆయిల్ ఫామ్ రైతుల కోసం గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో మొదటిసారిగా సమాధాన్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె.పరమేశ్వరన్ తెలిపారు. నగరంలోని గోద్రెజ్ సంస్థ కార్యాలయంలో ఆయన వివరాలను తెలిపారు. ఆయిల్ ఫామ్ రైతులకు సమగ్ర విజ్ఞానం, ఇన్‌పుట్‌లు, సాధనాలు సేవలు పరిష్కారం కోసం వారికి పూర్తి స్థాయి సమాచారం అందించేందుకుగానూ ఈ సమాధాన్ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు.

హెయిర్ స్టైటర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ డైసన్ సంస్థ ఎయిర్ స్ట్రైట్ స్ట్రెయినర్‌ను నగర మార్కెట్లోకి తీసుకు వచ్చినట్లు సంస్థ ప్రతినిధి కె.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా తడిగా ఉన్న జుట్టును ఆరపెట్టడంతో పాటుగా జుట్టు చిక్కులు లేకుండా నిటారుగా చేసేందుకు ఈపరికరం ఎంతగానో ఉపయోగపడు తుందని తెలిపారు. వివిధ రకాల వ్యక్తుల వారి హెయిర్‌ను దృష్టిలో ఉంచుకుని రూపొందించా రన్నారు. దీనిని ఉపయోగించడం వలన జుట్టు దృఢంగా, ఆరోగ్యకరమైన అనుభూతిని అందిస్తుందని తెలిపారు.

షాబాజ్‌కు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్

ప్రజాశక్తి - నందిగామ :

నందిగామకు చెందిన ప్రొఫెషనల్ ఎరోబిక్ ట్రైనర్ మహమ్మద్ నూరుద్దీన్ కుమారుడు సఫాన్ షాబాజ్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ కైవసం చేసు కున్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం లో సఫాన్ షాబాజ్ మంచి ప్రతిభ కనబరచి ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించాడు. 'హ్యూజ్ పవర్ సేవింగ్ సిస్టం బై సోలార్' (సోలార్ కరెంట్‌ని ఉపయోగించి డొమెస్టిక్, గవర్నమెంట్, అగ్రికల్చర్ ఈ మూడు సెక్టార్స్‌లో పవర్ ఆదా చేయు విధానంపై షాబాజ్ నైపుణ్యం ప్రదర్శించారు. షాబాజ్ నందిగామ శ్రీవిద్య విద్యాలయం , సీబీఎస్సీ, పల్లగిరిలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. సఫాన్ షాబాజ్ 2023 నవంబర్ నెలలో విజయవాడ నలంద స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రథమస్థానం సాధించి జాతీయస్థాయికి ఎంపికైన విషయం మనకు తెలిసిందే. సఫాన్ షాబాజ్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించటం పట్ల నందిగామ ప్రముఖులు, ఎరోబిక్స్ సభ్యులు, జిమ్ సభ్యులు, వాకర్స్ హర్షం వ్యక్తం చేశారు.

సిఎంఎఫ్ స్మార్ట్ ఫోన్ విడుదల

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ :

సరికొత్త టెక్నాలజీతో అందరికీ అందుబాటులో ఉండే విధంగా సిఎంఎఫ్ ఫోన్ మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ మార్కెటింగ్ హెడ్ ఎల్.రామ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. టెక్ డైమెన్షన్‌తో, 73005 జీ ప్రాసెసర్‌తో వేగవంతమైన నమ్మకమైన ఫోన్ అన్నారు. 5 వేలు ఎహెచ్ఐ బ్యాటరీతో యూజర్ ఛార్జీపై రెండు రోజుల వరకు ఆనందించొచ్చని తెలిపారు. 16 జిబి ర్యామ్, శక్తివంతమైన కెమేరా ఉంటుందన్నారు. రియల్ కెమేరా 16 ఎంపి ఫ్రంట్ కెమేరాతో ఆకట్టుకునేలా ఉంటుందని తెలిపారు. విలక్షణమైన స్టైలిష్‌తో బ్లూటూత్ కాల్స్ 11 రోజుల వరకు బ్యాటరీ పని చేస్తుందన్నారు. వివరాలకు అన్ని ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌లలో అందుబాటులో ఉంటుందని తెలిపారు.

పిహెచ్‌డిలో 48వ ర్యాంకు

ప్రజాశక్తి - తిరువూరు :

అక్షర కళాశాల పూర్వ విద్యార్థి కొమ్ము కమల్ దిగ్విజయ్ పిహెచ్‌డి ఫలితాల్లో రాష్ట్ర 48వ ర్యాంకు సాధించినట్లు కళాశాల డైరక్టర్ ధనుంజయ తెలిపారు. తిరువూరు మండలం రాజీవ్ నగర్‌కు చెందిన కొమ్ము కమల్ దిగ్విజయ్ 2015 నుంచి 2020 వరకు ఇంటర్మీడియట్, డిగ్రీ వరకు తమ కళాశాలలో చదివారని చెప్పారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.